సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER


Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
www.twitter.com
/leaderramanamurthy/

ఆదివారం • 13 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 169 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

తాయిలాల మూట
విప్పేశారు

ఓట్ల కోసం పాట్లు
మోదీ చేతిలో నగదు బదిలీ పథకం
బాబు అస్త్రం రైతు బంధు స్కీం





ప్రత్యేక ప్రతినిధి

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఓ ప్రహసనంగా మారిపోయాయి. ఓటరు వేలికి సిరా ఆరకముందే నేతలు జారుకుంటున్నారు. అయిదేళ్ల పాటు అయిపూ అజా పట్టని నాయకులకు జనం ఆఖరి మూడు నెలల్లోనే గుర్తుకు వస్తున్నారు. మిగిలిన కాలమంతా నేనే రాజు నేనే మంత్రి తరహాలో పాలన చేసి ఆసలు కథలో అస్త్రాలు తీస్తున్నారు. దీంతో, ఊరట చెందిన జనం ఓట్ల వర్షం కురిపిస్తారని ఆశిస్తున్నారు. ఇపుడు దేశంలో జరుగుతున్నది ఇదే. అక్కడ కేంద్రంలో మోడీ సర్కార్, ఇక్కడ ఏపీలో బాబు సర్కార్ ఇదే విధానాన్ని నమ్ముకుని జనంలోకి పోతున్నారు. మొన్నటికి మొన్న మోడీ ప్రభుత్వం అగ్ర వర్ణాలతో నిరుపేదలకు పది శాతం రిజర్వేషన్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చేసింది. ఏడాదికి కోటి ఉద్యోగాల పేరు చెప్పి 2014లో ఓట్లు దండుకున్న బీజేపీ ఇపుడు ఓదార్పుగా ఈ అస్త్రం బయటకు తీసింది. దేశంలోని అగ్రవర్ణ పేదలను ఈ విధంగా తమ వైపునకు తిప్పుకునేందుకు ఈ ఎత్తుగడ వేశారన్నది అందరికీ తెలిసిందే. ఇదే తీరున చిన్న వ్యాపారులకు జీఎస్‌టీలో భారీ రాయితీ ప్రకటించి ఆదుకోవడమూ అందులో భాగమే. ఈ రెండు వర్గాలతో పాటు, అట్టడుగు పేదలకు కూడా మోడీ భారీ పథకాన్ని రెడీ చేసి ఉంచారని ప్రచారం సాగుతోంది. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 27 కోట్ల మంది ప్రజానీకం కోసం నగదు బదిలీ పథకాన్ని అమలుచేయాలని మోడీ సర్కార్ అనుకుంటోందట. దీనిని కూడా త్వరలోనే ప్రకటిస్తారని తెలుస్తోంది. నెలకు 2,500 నుంచి మూడు వేల వరకూ ఈ విధంగా ఈ నగదును ప్రత్యక్షంగా లబ్దిదా రులకు ఈ పథకం అందించేలా ప్రణాళికలు రూపొందు తున్నాయట. అదే కనుక అమలుచేస్తే గుత్తమొత్తంగా పేదల ఓట్లు దండుకోవచ్చునని కమలనాథుల వ్యూహంగా ఉంది. ఇక, ఏపీ విషయానికి వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం దూకుడుగానే ఉన్నారు. దాంతో, ఏపి రాజకీయాల్లో కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల షెడ్యూల్ కు సమయం దగ్గర పడుతుండటం తో అధికార పార్టీలో హడావుడి మొదలైంది. సుదీర్ఘ పాదయాత్ర చేసిన జగన్ ప్రకటించిన ప్రజాకర్షక వరాలను

మిగతా 2లో

కలెక్టర్ కోలాటం...



3లో

వుడా చిల్డ్రన్ థియేటర్‌లో ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో కె. కోటపాడు మండలం రొంగలినాయుడుపాలెంకు చెందిన మహిళలతో కోలాటమాడుతున్న విశాఖ కలెక్టర్ ప్రవీణ్‌కుమార్. -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

హ్యాండిచ్చేశారుగా..!

యూపీలో ఎస్పీ-38.. బీఎస్పీ-38 • రెండు సీట్లు కాంగ్రెస్‌కు



లక్నో : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో పట్టు సాధించేందుకు సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కలిసి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం సంయుక్త మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పొత్తు, సీట్ల పంపకాల గురించి ప్రకటన చేశారు. మాయావతి మాట్లాడుతూ.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇది దేశ రాజకీయాల్లో సరికొత్త విప్లవానికి దారి తీస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుండగా బీఎస్పీ 38

మిగతా 2లో

వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్
ల్యాండ్ పూలింగ్

రైతులు నుంచి వందలాది ఎకరాలు స్వాధీనం
వ్యవసాయం నుంచి రైతులకు దూరం చేయడమే లక్ష్యమా ?
వీఎంఆర్‌డీఏగా మారిన తరువాత మరింత దూకుడు
వరి పండే చోట.... పక్కా భవనాలు.. మరి తిండిపెట్టేదెవరు ?



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వ్యవ సాయం ఎందుకు దండగ అంటూ.. మన హైటెక్ చంద్రబాబు గతంలో ఒకమారు అన్న సంగతి అందరికీ గుర్తుండే వుంటుంది. మరి ఆయన ఏ ముహూర్తాన అన్నారోగాని అచ్చం..అలాగే పచ్చని పొలాలు కనుమరుగవుతూ పక్కా భవనాలు దర్శనమిస్తున్నాయి. అన్నపూర్ణగా పేరు గాంచిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నం కూడా దొరకని దౌర్భాగ్య పరిస్థితులు దాపురించేలా

మిగతా 2లో



జిల్లాకో కోటి...
పండగ చేస్కో


ఒక్క రోజు వేడుక కోసం ఖజానాకు చిల్లు
పసుపు పార్టీ సంక్రాంతి దుబారా
సందడంతా తెలుగు తమ్ముళ్లు, అధికారులదే

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పండగొచ్చినా.. పబ్బమొచ్చినా చంద్రబాబుకు గొప్ప సరదా అంటే నమ్మండి....రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒకటే పండగల హోరు. సాంప్రదాయంగా వస్తున్న పండగలతో పాటు, మొక్కలు కోసం ఒకసారి, నీరుకోసం మరోసారి ఇలా ప్రతీ ఇది ప్రభుత్వసొమ్మును మంచినీరులా ఖర్చుచేస్తూ అట్టహాసంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వస్తుందన్న సంగతి తెలిసిందే.అత్తసొమ్ము అల్లుడు దారపోశాడంటే ఇదేనేమో ? ప్రజాధనాన్ని పండగల పేరిట సాక్షాత్తూ సర్కారే ఆర్భాటపు కార్యక్రమాలు చేపడుతూ

మిగతా 2లో

ఏపీ అంటేనే అభివృద్ధి

ఐకానిక్ బ్రిడ్జ్‌కు నామకరణం చేసిన ముఖ్యమంత్రి



విజయవాడ: పవిత్రసంగమంలో మరో చరిత్రకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద క ృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్య మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.1387 కోట్లతో 3.2 కిలోమీటర్ల మేర ఐకానిక్ వంతెన నిర్మాణం జరుగనుంది. ఇబ్రహీంపట్నం-

మిగతా 2లో

జగమేమాయ!



19న ఈసెట్
26న ఐసెట్



విజయవాడ : ఏపీ ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రక టించారు. ఆన్‌లైన్‌లో 7 ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామని గంటా శ్రీనివాసరావు విజయవాడలో తెలిపారు. ప్రవేశ పరీక్షల తేదీలను వెల్లడించారు. శనివారం మంత్రి షెడ్యూల్లను విడుదల చేశారు. మొత్తం ఏడు సెట్లను ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఏప్రిల్ 19న ఏపీ

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | ఆదివారం 13-1-2019

మహిళా కళాశాలలో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగం మేనియేచర్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. ఎంబిఎ, బిబిసి విద్యార్థులు వ్యర్థాలతో పర్యావరణ రహితంగా తయారుచేసిన వివిధ ఆకృతులను ప్రదర్శనలో వుంచారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శోభారాణి విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గులపోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకురాలు ఎస్.పద్మావతి,కె.గీతాంజలి, పి.మంగమ్మ, ఎన్.శారద, ఎ.ఆశారాణి, ఎస్.అనురాధ, ఎహెచ్‌డి పుష్పలత, కె.సుధ, పి.పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనను తిలకించడానికి జూనియర్ కాలేజీ విద్యార్థులు తరలివచ్చారు.

రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

మహిళ మెడ నుంచి 5 తులాల బంగారం చోరీ

గోపాలపట్నం : గోపాలపట్నం కృష్ణనగర్ సమీపంలో చైన్ స్నాచర్లు శనివారం రెచ్చిపోయారు. మార్నింగ్ వాకింగ్ చేస్తున్న ఒక మహిళ మెడలో నుంచి వెనుకనుంచి బైక్ పై వచ్చి చైన్ లాక్కొని వెళ్ళిపోయాడు. బాధితురాలు మాజీ పోలీసు అధికారి కుటుంబానికి చెందిన మహిళ.కావడం విశేషం. ఆమె వద్ద నుంచి సుమారు 5 తులాల బంగారు చైన్‌ను చోరీ చేశారు. పోలీసులకు దీనిపై ఫిర్యాదుచేయడంతో దర్యాప్తు చేస్తున్నారు.

సీబీఐతో విచారణ చేయించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర విభజనహామీలైన ప్రత్యేక హెూదా, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ లేని కారణంగా నిరుద్యోగ యువత పెరిగిపోతున్నారని ఏపీ నిరుద్యోగ జెఎసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేయంత్‌కుమార్ అన్నారు. పూర్వకాలంనుంచి విశాఖకు రైల్వేజోన్ ప్రకటించాలనే డిమాండ్ ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. గుంటూరు గుంతకల్, విజయవాడ, కెకెలైన్, కెఆర్ లైనుతో కూడిన పూర్తిస్థాయి రైల్వేజోన్ విశాఖ కేంద్రంగా ప్రకటించేంతవరకు నిరుద్యోగం తగ్గదన్నారు. 1951లో 6గా వున్న రైల్వేజోన్లను 8గా ప్రకటించారని, 1966లో 9వజోన్ ప్రకటించారన్నారు. అన్ని అర్హతలుండి వెనుకబడిన ప్రాంతంగా ఉన్న విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కేటాయించక పోవడం దుర్మార్గమన్నారు.

ఎవ్వరూ చంద్రబాబుకు సాటిరారు...



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : పేదలకు అండగా నిలబడేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని టిడీపీ నాయకుడు మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు.ఉత్తర నియోజక వర్గ 33వ వార్డు న్యూకాలనీ శివాలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాల అమలే అందుకు కారణమన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఇచ్చే పెన్షన్‌ను 2వేలరూపాయలకు పెంచడం ద్వారా పేద ప్రజలపట్ల ఆయనకున్ననిబద్ధత వ్యక్తమౌతోందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ఆయనకు ఆయనే సాటి అని నిరూపించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు అధ్యక్షులు రాఘవమ్మ, అధికసంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దక్షిణ నియోజకవర్గంలో వైఎస్ ఆర్‌సీపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు పిలుపునిచ్చారు. జీవీఎంసీ 26వ వార్డు మాజీ కార్పోరేటర్ గుల్లిపల్లి ఆనంద్ రావుతో కలిసి శనివారం దక్షిణ నియోజకవర్గంలలో పార్టీ బలోపేతం చేసే అంశమై కార్యకర్తలు, నాయకులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా గురువులు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీకి చెక్కుచెదరని ఆదరణ వుందన్నారు.రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్నకార్యక్రమాలు, ప్రజా పోరాటాలు అందరినీ ఆకర్షిస్తున్నాయన్నారు.మిగిలిన పార్టీలు కంటే ఆయనకు ప్రజాధరణ వుందన్నారు.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రానున్న ఎన్నికల్లో గెలుపొంది వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

19న ఈసెట్..26న ఐసెట్

(మొదటిపేజీ తరువాయి)

ఈసెట్(అనంతపురం జేఎన్టీయూ), ఏప్రిల్ 20 నుంచి ఏపీ ఎంసెట్(కాకినాడ జేఎన్టీయూ), ఏప్రిల్ 26న ఐసెట్(ఎస్వీయూ), మే 1 నుంచి ఏపీ పీజీసెట్ (ఏయూ), మే 6న ఏపీ ఎడ్‌సెట్(ఎస్వీయూ), మే 6న ఏపీ లా సెట్(ఎస్కేయూ), మే 5 నుంచి ఏపీ పీఈ సెట్ (నాగార్జున యూనివర్శిటీ) నిర్వహించనున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.

హ్యాండిచ్చేశారుగా..!

(మొదటిపేజీ తరువాయి)

స్థానాల్లో, ఎస్పీ 38 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మిగతా నాలుగు సీట్లను ఇతర పార్టీలకు వదిలినట్లు ఆమె తెలిపారు. అమేథి, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ కోసం విడిచిపెట్టినట్లు చెప్పారు. 'దేశ ప్రజల ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకుంటున్నాం. ఈ పొత్తు రెండు పార్టీల ప్రయోజనాల కోసం కాదు. భాజపాకు సమాధానం చెప్పేందుకు ఇదొక చారిత్రక సమావేశం. కోట్లాదిమంది ప్రజలు కేంద్రంలోని భాజపాపై అసంత ృప్తిగా ఉన్నారు. రైతులు, నిరుద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సమాజంలోని కోట్ల మందిని కాపాడేందుకే ఈ పొత్తు. 1993లో బీఎస్పీ చీఫ్ కాన్షీరామ్, ములాయం సింగ్ యాదవ్ కలిసి యూపీ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఇప్పుడు మేం కూడా అదే స్ఫూర్తితో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాం. ఎస్పీ-బీఎస్పీ పొత్తు పేదలు, కార్మికులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనార్టీల కోసమే' అని మాయవతి స్పష్టం చేశారు. 'గతంలో కాంగ్రెస్ బోఫోర్స్ కుంభకోణం వల్ల అధికారాన్ని కోల్పోతే.. ప్రస్తుతం భాజపా రఫేల్ వల్ల అధికారాన్ని కోల్పోయే పరిస్థితి తెచ్చుకుంది. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలో అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తే.. ప్రస్తుతం భాజపా పాలనలో అధికారికంగా ప్రకటించకపోయినా అటువంటి పరిస్థితులే నెలకొన్నాయి' అని ఆమె దుయ్యబట్టారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకపోవడానికి గల కారణాలను మాయావతి వివరించారు.

ల్యాండ్ పూలింగ్

(మొదటిపేజీ తరువాయి)

సాక్షాత్తూ పాలకులే వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయరంగం ఘోరంగా దెబ్బతింటుండడం, ఫలిసాయం లేక రైతులు అష్టకష్టాలు పడుతున్న సంగతి తెలిసిందే. మరో వైపు వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికే వారి సంఖ్య మన ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా వుండ డంతో వారు వ్యవసాయానికి వదులు కోలేక చావైనా, రేవైనా వ్యవసాయమే అంటూ వారు చేస్తున్న కృషి ఫలితంగా నేడు కాస్తయిన ఆంధ్రప్రదేశ్‌లో వరి బియ్యం దొరుకుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. అయితే రైతులను వ్యవసాయం నుంచి బయటకు తేలేకపోయిన పాలకులు అమాంతం వారి భూములనే లాక్కోవడం ద్వారా వారిని వ్యవసాయానికి దూరం చేసే ప్రయత్నాలు గత కొన్నేళ్లుగా జరుగుతునే వుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ అవసరాలు, వివిధ కారణాలు చూపుతూ "ల్యాండ్ పూలింగ్" ద్వారా పెద్ద ఎత్తున వ్యవసాయ రంగానికి దెబ్బతీసే ప్రయత్నాలు జరగడం విచారకరం. ఎందుకూ పనికిరాని ఖాళీ స్థలాలు, భూములు వినియోగంలోకి తెస్తే ఫర్వాలేదు గాని, పచ్చగా కళకళలాడే వ్యవసాయక్షేత్రాలను సైతం విచ్ఛినం చేస్తూ , ఆయా భూములు కాంక్రీట్ జంగిల్‌గా మార్చే విధంగా ప్రభుత్వమే దోహదపడడం విశేషం. పరోక్షంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తోందనడంలో అతిశయోక్తి లేదు. మరి ముఖ్యంగా రాష్ట్రంలోని అతి పెద్దనగరమైన విశాఖపట్నం, ఆ తరువాత స్థానంలో వున్న రాజధాని కేంద్రం అమరావతి, విజయవాడ ప్రాంతాల్లో ఇప్పటికే భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్న సంగతి తెలిసింది. ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారాలు సాగుతున్నాయి. ఈ ముసుగులో ఎన్నో పెద్దతలకాయలు కూడా ప్రత్యక్ష,పరోక్ష వ్యాపారాలున్నాయి. అయితే అభివృద్ధి చెందుతున్న ఈ నగరాలు మరింత విస్తరించే విధంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా చర్యలు మరింత ముమ్మరం అయ్యాయి. ఇందులో భాగంగా నగరాల అభివృద్ధి ముసుగులో నగర శివార్లు, చుట్టుపక్క ప్రాంతాల్లో వున్న వేలాది ఎకరాలు పంట పొలాలు నాశనం చేసే ప్రక్రియతో నేడు వ్యవసాయ రంగం మరింత ఢీలా పడుతున్నదనే చెప్పాలి. ప్రభుత్వం గృహనిర్మాణ పథకాలు, పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్య గృహనిర్మాణాలు, ఇక వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థలు ఇలా ఏదో ఒక వంకతో ప్రయివేటు వ్యక్తుల నుండి భూములు లాక్కొంటూ రావడంతో సర్వత్రా ఆందోళన చెందుతున్నారు. సేకరించిన భూములు అత్యధిక శాతం మళ్లీ పలువురు బడాబాబుల చేతుల్లోకే వెళుతుండడం విశేషం.ఇప్పటికే నగరాల్లో వుంటున్న జనానికి వ్యవసాయ క్షేత్రాలు ఎలా వుంటాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. పోని ఎక్కడో కిలోమీటర్లు దూరంలో వున్నవాటిని చూసివద్దామన్నా వారికి కనిపించని రీతిలో పెద్ద ఎత్తున ల్యాండ్ పూలింగ్ వ్యవహారం సాగుతోంది. మరీ ముఖ్యంగా విశాఖ అర్బన్ డవలప్‌మెంట్ అధారటీని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డవలప్‌మెంట్ అథారటీ (వీఎంఆర్‌డీఏ)గా విస్తరించారు. అయితే ఇదంతా నగరాభివృద్ధికి అని అంతా భావించారు. అయితే వీరి కార్యకలాపాలను తొంగిచూస్తే మాత్రం అసలు రంగు బయటపడుతోంది. ఇది సర్కారు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారిపోయింది. ప్రయివేటు వ్యాపారులకు ధీటుగా వీరి వ్యవహారాలుసాగుతున్నాయి. మరీ ముఖ్యంగా వుడా పరిధిలో

విజయనగరం,శ్రీకాకుళం, విశాఖపట్నం,తూర్పుగోదావరి జిల్లాల్లో

పెద్ద ఎత్తున భూములు రైతులు నుంచి సమీకరిస్తోంది. అయితే వాటితో ప్రభుత్వమే నేరుగా వ్యవసాయం చేస్తుందా ? అంటే అదీ లేదు. ఆయా పచ్చని పంటపొలాలను ఫ్లాట్‌లుగా చేసి, అమ్ముకోవడం ద్వారా ఖజానా నింపుకునేందుకే దోహదపడుతోంది. ఈ ముసుగులో దాదాపు అన్ని ప్రాంతాల్లో వందలాది ఎకరాలు భూములు వీఎండీఏ ల్యాండ్ పూలింగ్ పేరిట సేకరిస్తోంది. గ్రామ సభలు ఏర్పాటుచేసి,రైతులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చేస్తున్నారంటూ అధికారులు చెబుతున్నప్పటికీ, ఇదంతా లోపభూయిష్టంగానే, రైతులు అయిష్టంగానే ఇస్తున్నట్టు తెలుస్తోంది. రైతులకు ఏదో ఒకలా తమ దారిలోకి తెచ్చుకోవడం ద్వారా వీఎండీఏ అధికారులు ఆ భూములు వీఎంఆర్‌డీఏ ఖాతాలో పడేలా చేస్తున్నారు.తద్వారా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో పడుతోందన్నవాదన సర్వత్రా వినిపిస్తోంది. తాజాగా శుక్రవారంనాడు భీమునిపట్నం మండలం కొత్తవలస గ్రామం లో లాండ్ పూలింగ్ పేరిట 94.86 ఎకరాలను సమీకరించారు.32 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ అంగీకారాన్ని తెలియజేసినట్టు అధికారులు చెబుతున్నారు. రిలో 14 మండి అసైన్డ్ రైతులు కాగా, 18 మండి ఆక్రమిత దారులు. అంతకుముందు మధురవాడ ప్రాంతంలో కూడా దాదాపు 100 ఎకరాలు పైచిలుక ల్యాండ్‌పూలింగ్ పేరిట వీఎంఆర్‌డీఏ స్వాధీనం చేసుకుంది. అంతకుముందు పెందుర్తి మండలంలోని ఎస్.ఆర్.పురంలో 127.46 ఎకరాలను సమీకరించేందుకు ఇటీవల అధికారులు గ్రామ సభ ఏర్పాటుచేశారు. అయితే 177 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని, ఇద్దరు,ముగ్గురు రైతులు మాత్రం అభ్యంతరం చెబుతున్నారంటూ అధికారులు పేర్కొంటున్నారు. ఇలా దొరికినకాడికి దొరికినట్టు వ్యవసాయ క్షేత్రాలే లక్ష్యంగా వీఎంఆర్‌డీఏ వేలాది ఎకరాలు భూములు లాక్కోవడం విచారకరం.ఇలా వీఎంఆర్‌డీఏ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వ్యవసాయక్షేత్రాలే లక్ష్యంగా ల్యాండ్ పూలింగ్ పేరిట రైతులు నుండి వీఎంఆర్‌డీఏ భూములు లాక్కోవడం బట్టి భవిష్యత్తులో రాష్ట్రంలో వ్యవసాయమే కనిపించకుండా పోతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రైతుల కోసమే తమ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయంటూ కంటితుడుపు చర్యలు చేపడుతున్న మన పాలకులు పరోక్షంగా రైతుల కళ్లుపీకేసుందుకు కుట్ర చేస్తున్నాయన్నది మాత్రం కొద్దిమందికే అర్థమౌతోంది. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా, సమూలంగా నాశనం చేసే ప్రక్రియల్లోభాగమే ఈ ల్యాండ్‌పూలింగ్ అంటూ సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పండగ చేస్కో

(మొదటిపేజీ తరువాయి)

లక్షలాది రూపాయలు వెదలజ్లడం సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. మొన్న దసరా,దివాలీని విశాఖ బీచ్‌లో కోట్లాదిరూపాయలు వ్యయంతో భారీగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక ఆ తరువాత ఇటీవలే విశాఖ ఉత్సవ్ పేరిట దాదాపు 350 కోట్లు పైచిలుక ప్రభుత్వ ధనం వ్యయం చేశారు. మళ్లీ రోజులు వ్యవధిలోని సంక్రాంతి పండగ రావడంతో ప్రభుత్వం ఈఅవకాశాన్ని మాత్రం ఎందుకు వదులుకోవాలని భావించిందో ఏమోగాని సంక్రాంతి నిర్వహణకు కూడా 'సై' అంటూ శనివారం విశాఖ జిల్లావ్యాప్తంగా అట్టహాస కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది.ఈమేరకు జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో అధికారికంగా నిర్వహించేందుకు వీలుగా దాదాపు కోటి రూపాయలు ప్రభుత్వ ఖజానా విడుదల అయింది. ఈమేరకు జిల్లాలోని ఒక్కో మండలానికి లక్ష రూపాయలు చొప్పున మంజూరుచేశారు. అలాగే మహావిశాఖనగరపాలక సంస్థలోని ఒక్కో జోనల్ కార్యాలయానికి లక్ష రూపాయలు కేటాయించారు. మధురవాడలోని ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం శిల్పారామంలో కార్యక్రమ నిర్వహణకు 3 లక్షల రూపాయలు మంజూరు చేశారు. అదే విధంగా చిల్డ్రన్ థియేటర్ ఎరినాలో శనివారం నుండి సాంక్రాంతి వేడుకలు ఆరంభమయ్యాయి. ఇక్కడ కూడా లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు ఖర్చుచేస్తున్నారు. ఆయా నిధులతో మన సాంప్రదాయం ఒట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు.

అలాగే సంక్రాంతి శోభ కొట్టొచ్చేలా, గ్రామీణ సాంప్రదాయం నడిచి వచ్చేలా నిర్వహించాలని ఆదేశించింది. ఈసందర్భంగా పలు పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తున్నారు. ఇంతవరకు బాగానే వున్నా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సంక్రాంతి సంబరాల్లో ఎక్కడి చూసినా తెలుగు తమ్ముళ్లు, అధికారుల హడావిడీ తప్పా జనం భాగస్వామ్యం అంతగా లేదనే చెప్పాలి. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాతో చేస్తున్న ఈ హడావిడీ ఏ కార్యక్రమం ఏం ప్రయోజనం ఆశించి అన్నది చంద్రబాబు చెప్పాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సంక్రాంతి వేళ ఎవరి ఇళ్లలో వారు తమ బంధువులు,మిత్రులతో ఏటా సాంప్రదాయంగా జరుపుకునే సందర్భంలో ప్రభుత్వం వారు వారి ప్రచారం కోసం చేపడుతున్న అట్టహాస కార్యక్రమానికి ఎవరైనా వస్తారా ? అంటూ ప్రశ్నలు ఎదురౌతున్నాయి. ప్రతి అవకాశాన్ని ముఖ్యమంత్రివర్యులు రాజకీయప్రయోజనం కోసమే వాడుకుంటున్నారని, ప్రజాధనంతోనే పబ్లిసిటీ ఇచ్చుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో ప్రతీది తామే చేస్తున్నామని చెప్పుకునేందుకు వీలుగానే ఈ కార్యక్రమాలు కనిపిస్తున్నాయన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వకార్యక్రమాలు, పథకాలను కూడా తామే చేశామని చంద్రబాబు,టీడీపీ నాయకులు ప్రచారం చేసుకోవడం, దీని వలన కేంద్ర ప్రభుత్వంతో గొడవొచ్చి బీజేపీ,టీడీపీకి తెగతెంపులు జరిగిపోయినప్పటికీ, దీనికి బాబు మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు కోసమే కేంద్రంతో కటాఫ్ అంటూ చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రంలో జరిగే సాంప్రదాయ పండగలకు కూడా పచ్చ కలర్ వేసేందుకు సర్కారు ఖజానా ఖర్చుచేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ఈ సంక్రాంతి వేడుకలు మూలంగా ప్రభుత్వ ఖజాన గుల్లకావడమే తప్పా, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం వుండదన్నారు.నిధులు ఇలా వృధా చేసే కంటే ఈ నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాలు, ఇతరత్ర సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలకు వెచ్చిస్తే జనం మన్ననలు పొందేవారని, ప్రతి పండగకు తగుదనమ్మా ... అంటూ చంద్రబాబు ముందుపడడం వలన బాబు అబాసులపాలైపోతున్నారంటూ పలువురు అభిమానులు వాపోతున్నారు.

మూటవిప్పేశారు

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలో ఉండగానే అమలు చేసి జగన్‌కు ఛాన్స్ ఇవ్వకూడదని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. అందులో భాగంగానే సామాజిక పెన్షన్లను పెంచిన చంద్రబాబు ఇపుడు అదే జోరులో ఇతర ప్రకటన పైనా దృష్టి పెట్టారు. మరి..రాజకీయంగా చూస్తే ప్రకటించిన వారికి క్రెడిట్ దక్కుతుందా..లేక అమలు చేస్తున్న వారికి దక్కుతుందా అన్నదానిపైన కూడా చర్చ సాగుతోంది. ఇక, వైసీపీ పార్టీ ప్లీనరీ సమయంలో అధినేత జగన్ వచ్చే ఎన్నికల కోసం నవరత్నాలను ప్రకటించారు. పాదయాత్ర లో వీటికి విస్త ృత ప్రచారం కల్పించారు. ఎన్నికల్లో వైసిపి ప్రచారాస్త్రాలుగా నవరత్నాలు మారుతున్నాయి. ఇదే సమయంలో జగన్ ఇస్తున్న హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదని విమర్శలు చేసిన టిడిపి నేతలు..ఇప్పుడు ఆ ప్రకటనలనే అమలు చేస్తున్నారు. జగన్ ఏడాదిన్నార క్రితం పెన్షర్ రెట్టింపు చేస్తానని.. అధికారంలోకి రాగానే అమలు చేస్తానని ప్రకటించారు. ఇది ప్రజల్లోకి విస్త ృతంగా వెళ్లింది. దీంతో..చంద్రబాబు తన వ్యూహాలకు పదును పెట్టారు. అధికారంలోకి వస్తే అమలు చేస్తానని చెబుతున్న జగన్ కంటే..అధికారంలో ఉన్న తాను అమలు చేసేస్తే..ఇక జగన్ కు అవకాశం ఉండదని..ప్రజలు తనతోనే ఉంటారని ఓ అంచనాకు వచ్చారు. అంతే, రాష్ట్ర అర్ధిక పరిస్థితులు సహకరించుకున్నా..తక్షణమే అమల్లోకి వచ్చేలా పెన్షన్ల మొత్తాన్ని రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకు న్నారు. ఫలితంగా 54 లక్షల మంది పై ప్రత్యక్షంగా ప్రభావం చూపనుంది. (జగన్ నవరత్నాల్లో ప్రధానంగా పెన్షన్లు..రైతులకు లబ్ది..డ్వాక్రా మహిళలకు ఆర్ధిక వెసులుబాటు ప్రధానమైనవి. జగన్ చేసిన ప్రకటనపై ముఖ్యమంత్రి అనేక కోణాల్లో ప్రజాభిప్రాయం సేకరించేందుకు సర్వేలు చేయించారు. అందులో ఈ మూడు అంశాలు ప్రజల్లోకి బాగా వెళ్లాయని ఫీడ్‌బ్యాక్ వచ్చింది. అంతే, అందులో మొదటగా పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

ఇక, గత ఎన్నికల హామీల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ ప్రకటించినా..ఒక్కో మహిళకు పదివేల రూపాయాల ఆర్ధిక వెసులుబాటు మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు జగన్ నిర్ణయానికి ధీటుగా..అధికారంలో ఉన్న సమయంలోనే ప్రతీ డ్వాక్రా మహిళకు మరో పది వేలు చొప్పున ఆర్ధిక ప్రయోజనం కలిగించేలా కసరత్తు జరుగుతోంది. ఇక, రైతులు విషయంలో జగన్ చేసిన ప్రకటనకు ధీటుగా..ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రుణ మాఫీ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి..తెలంగాణ తరహాలో రైతు బందు స్కీం అమలు కు ప్లాన్ చేస్తున్నారు. జగన్ హామీలను ముందుగానే అమలు చేస్తున్న చంద్రబాబు ఖచ్చితంగా ఆ క్రెడిట్ తనకే దక్కుతుందనే భావనలో ఉన్నారు. ప్రయోజనాలు అందుకున్న వారు తమతోనే ఉంటారనే అంచనాతో ఉన్నారు. ఇక ఇపుడు వైసీపీ, టీడీపీ అధినేతల మధ్యన క్రెడిట్ గేమ్ మొదలైంది. జగన్ కు చెప్పుకొనే అవకాశం లేకుండా చేస్తామని టిడిపి..తమను హామీలను బాబు అమలు చేస్తున్నారని ఆ క్రెడిట్ తమకే దక్కుతుందని వైసిపి చెబుతోంది. ఇప్పటికే జగన్ లెక్కలేనన్ని హామీలు ఇచ్చి ప్రజలను ఆకట్లుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక, అధికారంలో ఉన్న చంద్రబాబు ఇప్పటికే అమలు చేస్తున్న పథ కాలతో పాటుగా కొత్తవి అమల్లోకి తెస్తూ జగన్ కు చెక్ పెడుతున్నారు. మరి..సంక్షేమం - అభివ ృద్ధి పై జనసేన అధినాయకుడు పవన్ ఇప్పటి దాకా ఎటువంటి హామీలు..తన ఆలోచనలను బటయ పెట్టలేదు. ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ.. ఆ ఇద్దరూ ఇప్పటికే ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి..వీటికి భిన్నంగా హామీలు గుప్పిస్తారా..లేక కొత్త తరహా పథకాలను ప్రజల మధ్యకు తీసుకొస్తారా అనే చర్చ సాగుతోంది. దీంతో..ఇప్పుడు పథకాలు..వరాలతోనే ప్రజలను ఆక ట్టుకోవటానికి ఏపిలో పార్టీల అధినేతలు చేస్తున్న ప్రయత్నాల్లో ఎవరికి ప్రయోజనం దక్కుతుందో చూడాలి.

ఏపీ అంటేనే అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్దండ రాయునిపాలెంను కలుపుతూ కేబుల్ వంతెనను నిర్మించనున్నారు. హైదరాబాద్, భద్రాచలం హైవేల మీదుగా నేరుగా అమరావతి వెళ్లేలా వంతెన రూపకల్పన చేస్తున్నారు. భారతీయ యోగముద్రతో ఎల్‌అండ్‌టీ సంస్థ వంతెన డిజైన్ రూపొందించింది. తక్కువ పిల్లర్లు, ఎక్కువ కేబుళ్లతో ఐకానిక్ వంతెన నిర్మాణం జరుగనుంది. అలాగే రూ.750 కోట్లతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికను రూపొందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో విజయవాడను అభివృద్ధి చేస్తా మన్నారు.

పెన్షన్లు రూ. వెయ్యి నుంచి రూ. 2 వేలకు పెంచామని తెలిపారు. పేదల కోసం సంపదను సృష్టిస్తున్నామన్నారు. రాజధానిలో నిర్మాణాలు జరగడం లేదంటూ ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కూచిపూడి మన వారసత్వ సంపద అని, కూచిపూడి నాట్యాన్ని ప్రతిబింబించేలా బ్రిడ్జి నిర్మాణం చేపట్టున్నట్లు తెలిపారు. కూచిపూడి ఐకానిక్ బ్రిడ్జిగా నామకరణం చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రక ృతి సేద్యానికి శ్రీకారం చుట్టామని, 6 లక్షల మంది రైతులు ప్రక ృతి సేద్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని టూరిజానికి హబ్‌గా తయారు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ



స్వామి వివేకానంద 156వ జయంతిని పురస్కరిచుకుని ఏపీ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మహిళా కళాశాల నుంచి ఆర్కేబీచ్ వరకు నిర్వహించిన వివేకా శోభయాత్ర
.న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

స్వామి వివేకానంద 156వ జయంతి వేడుకలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : వన్‌టౌన్‌ప్రాంతంలోని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యం లో స్వామి వివేకానందుని 156వ జయంతి ఉత్స వా లు, జాతీయ యువజనోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల సుగు ణారాణి సహకారంతో ఐదువేల మందికి అన్నదానం చేసారు. సంఘ సేవకులు రాంబ్రహ్మం, షిప్పింగ్ సంస్థ ప్రతినిధులు కంచర్ల రాంప్రసాద్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, సూరాడ అప్పారావు, చింతపల్లి పోతరాజు, డిఎస్ అగర్వాల్, ఎంఎస్ఎన్ పాత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

జన జాగరణ సమితి ఆధ్వర్యంలో



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నవీన్

స్వామి వివేకానందుని 156వ జయంతి ఉత్స వాల్లో భాగంగా ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 8,9 తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో 2360మంది విదార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో శ్రీచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వి రిషిత గుప్త ప్రథమస్థానంలో నిలిచి 10 వేలనగదు బహుమతి, వివేకానందుని ప్రతిమ, సరస్వ తీదేవి మెమెంటోను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విశాఖ విభాగ ప్రచారక్ దామంచర్ల నవీన్ చేతుల మీదుగా అందకుంది. ఈ సందర్భంగా నవీన్ మా ట్లాడుతూ స్వామి వివేకానందుడు చెప్పిన విధంగా మనీ మే కింగ్ విద్యావిధానంతో సమాజంలో విలువలు పత నం అవుతున్నాయని, మాన్ మేకింగ్ విద్యావిధానంతో విలువలతోకూడిన సమాజ నిర్మాణం జరుగుతుం దన్నారు. విద్యార్థి దశనుంచి నిరుపేదల పట్ల సేవాభా వం, ఆదరించే మంచి గుణం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు వి చంద్రశేఖర్‌రావు-శ్రీదేవి, ప్రిన్సిపాల్ భానుగణేష్, జనజాగరణ సమితి నగర ఇంఛార్జ్ సునీల్‌కుమార్, దామోదర గుప్త, సురేష్, చైతన్య, రోహిత్, భార్గవరెడ్డి, లోకేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో



వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఐ

స్వామి వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పీఎం పాలెం సీఐ ఈ. వెంకినాయుడు అన్నారు.మధురవాడ కుడలి వద్ద పౌర సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ వెంకునాయుడు మాట్లాడుతూ వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్క యువతి యువకులు నడిచి రానున్న కాలంలో మంచి భవిష్యత్తును పొందాలని కోరారు .ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆధునిక పోకడలతో పోతున్న కాలంలో ఇలాంటి సభలు నిర్వహించడం ద్వారా నాటి వ్యక్తుల గురించి వారి జీవనశైలిని ప్రస్తుత కాలంలో ఉన్న ప్రజలకు వివరించడం ద్వారా సమాజంలో ప్రవర్తనను తీసుకొచ్చి దోహదపడితే అన్నారు ఈ కార్యక్రమాల్లో స్థానికపౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లువలస జగదీశ్వర్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు . టిడిపి నేతలు పిల్లా వెంకట్రావు, ఐదవ వార్డు అధ్యక్షులు పిల్లా నర్సింగరావు,నాగోతి సూర్య ప్రకాశరావు సెక్రెటరీ కానూరి అచ్చుత్రావు, ఐదు వార్డు టిడిపి మాజీ అధ్యక్షులు నమ్మి శ్రీనివాసరావు ఎస్సీసెల్ విభాగాలకు చెందిన నేతలు మండే మహేష్ , నుకవరపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు

శ్రీహరిపురంలో



నివాళులర్పిస్తున్న కొణతాల రామకృష్ణ, మళ్ల విజయప్రసాద్

ప్రస్తుతం స్వార్థ పూరితంతో.. ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత స్వామి వివేకానంద వంటి మహోన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని నగర భాజపా అధ్యక్షులు ఎమ్ నంగేంద్ర అన్నారు. జీవీ ఎం సీ 47వ వార్డు పరిధి దేవాదాయ శాఖ గాజువాక డిపో వద్ద శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కూడ లిలో శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పోలిమేరశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివే కానంద జయంత్సోవాల వేడకల్లో ముఖ్యఅతిధులు గా హజరైన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, వైకా పా నగర అధ్యక్షులు డాక్ట రు మళ్ల విజయప్రసాద్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ నగేంద్ర ముం దుగా స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం నిర్వహకులు కూడలిలో ఏర్పాటు చేసిన రక్తదా న శిబిరాన్ని, పేదలకు నిత్యవసరా సరుకులు, చీరాల పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కలిదిండి బద్రీనాథ్, అడ్వకేటు విజయబాబు, శరగడం పత్నీరావు, సినిమా యాక్టరు సలీం కార్తిక్, దాడి సత్యనారాయణ, పెద్దఎత్తున యువత పాల్గొన్నారు.

సెట్విస్ ఆధ్వర్యంలో



జ్యోతి ప్రజ్వలన చేస్తేన్న ఏయూ రిజిస్ట్రార్ నిరంజన్

నెహ్రూ యువ కేంద్ర, శ్రీగాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ జిల్లా యు వజన సర్వీసులశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవా లు, స్వామి వివేకానందుని 156 వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్య క్రమాలకు ముఖ్య అతిధిగా ఏయూ రిజిస్ట్రార్ కె నిరంజన్ ముఖ్యఅతిధిగా విచ్చేసి స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. యువత స్వామి వివేనందుని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.వివేకము-ఆనందము కలగలిసి వ్యక్తి స్వామి వివేకానందుడని కొనియాడారు. జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్ మాట్లాడుతూ యువత దేశానికి సంపదగా అభివర్ణించారు. యువత మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా పథకాల ద్వారా అభివృద్ధిపథంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విస్ ప్రతినిధులు నూకరాజు, రాజారావు, ఆల్‌వెట్ స్కూల్ విద్యార్థులు, లలిత, బాలాజీ, నరేష్, సత్తిబాబు, అన్నవరం, రకీబ్, సత్య శ్రీనివాస్, ఎ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో



నివాళలర్పిస్తున్న నాగేశ్వరరావు

స్వామి వివేకానందుని 156 జయంతి ఉత్స వాలు, జాతీయ యోజన ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ విద్యాకేంద్రం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ స్వాతంత్రం ద్వారా జాతి పునర్నిర్మాణం జరగదని, జాతి యావత్తు చైతన్యవంతం కావాలన్నారు. ప్రతిఒక్కరు స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నా రు. పవర్ కార్యదర్శి అబ్దుల్ రబీబ్ స్వామివివేకానం దుని జీవితం అందించిన ఆధునిక స్మృతి, సంకీర్ణ అస్తిత్వాన్ని, లౌకికపారదర్శకతలో తేడాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో బివికె కాలేజీ ఎన్ఎస్ఎస్ అధికారి రమణయ్య, జిల్లా యోజన సంక్షేమశాఖ సిబ్బంది నూక రాజు, నెహ్రూ యువకేంద్ర అధికారి రామ్‌ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వివేకానందుని జీవితంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేసారు..

సంత్ నిరంకారీ డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సంత్ నిరంకారీ మిషన్ ఎంవీపీ కాలనీలోని కార్యాయలంలో డైరీ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మిరిపురి ప్రేమ్‌జీ విచ్చేసి డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విశాఖ వాసులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలుతెలియజేసారు. ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముక్తి, జ్ఞానం మార్గాల ద్వారా వ్యక్తి యొక్క దైనందిన జీవితం సరళంగాను సుందరంగాను తీర్చిదిద్దుకోవచ్చున్నారు. ప్రతిఒక్కరిలో దేవుని దర్శించడమే భక్తి మార్గ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాము, సుబ్బారావు, గద్దిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న సభ్యులు

టీడీపీతోనే రాష్ట్రంలో పారదర్శకత పాలన : ఎమ్మెల్యే గణబాబు

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; గడిచిన నాలుగేళ్ల కాలంలో మునుపెన్నడూ ఏ ప్రభుత్వం చేయ్యాని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ఒక్క తెదేపా హయాంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబుదేనాని పశ్చిమ నియోజకవర్గం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. జీవీఎంసీ 47వ వార్డు శ్రీహరిపురం పరిధి కోరమండల్ కీడ్రా మైదనంలో జన్మభూమి నోడల్ అధికారి మనోహర్ నేతృత్వంలో నిర్వహించిన నిర్వహించిన ఆరో విడుత జన్మభూమి- మా ఊరు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు హజరయ్యారు. ముందుగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ప్రజాభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. అలాగే వివిధ విభాగాలకు చెందిన అధికారులు వారు చేపట్టిని కార్యక్రమాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సంక్షేమ పథకాలను అందజేశామని జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్ అన్నారు. సభ ప్రారంభానికి తొలుత చంద్రబాబు ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరపై వార్డు ప్రజలతో కలిసి అధికారులు వీకించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలతో ప్రతిజ్ఞను చేయించారు. అలాగే కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను, గర్భిణులకు యూసీడీ విభాగం నేతృత్వంలో సీమాంతాలను నిర్వహించి, పసుపు, కుంకుమలను ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ -4 జెడ్సీ రమణమూర్తి, విద్యుత్తు విభాగం ఏఈ కృష్ణ, తహసీల్దారు రాజారావు, తాగునీటి విభాగం ఏఈ మోహన్‌కుమార్, వార్డు యూసీడీ సీవో, ఆర్ఐ మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జన్మభూమిలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, కలెక్టరు ప్రవీణ్‌కుమార్

నగరంలో... పల్లె

తెలుగు సాంప్రదాయాలకు ముగ్దుడినయ్యా - కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గత కొన్నిచ సంవత్సరాలుగా ప్రతి తెలుగుపండుగలో పాల్గొంటున్నానని, సంక్రాంతిపండుగను ప్రభుత్వ పండుగగా నిర్వహిం చడం ఆనందంగా వుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ కుమార్ తెలిపారు. శనివారం వుడా బాలలప్రాం గణంలో ప్రభుత్వం తరుపున సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలంభవానీతో పాటు వివిదశాఖల జిల్లా అధికారులంతా సంబరాల్లో పాల్గొన్నారు. గిరిజనులతో దింసానృత్యం, చిటెకెలు, చిడతలు, తప్పెటిగుళ్ళు, కోలాటం, గొబ్బెమ్మలు, గంగిరెద్దు, రంగవల్లెలు, హరిదాసు ఇలా పల్లెల్లో జరిగే పండుగ వాతావరణాన్ని నగరానికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ సాంప్రదాయ వస్త్రాలు దరించి అందరితో ఆటపాటలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సంక్రాంతిపండుగ పాడిపంటలు, పశువులను కొలిచేందుకు నెలవైనదిగా అభివర్ణించారు. ఈకార్యక్రమంలో జేసీ2 సిరి, ఐసీడిఎస్ పీడీ సునంద, డిఈవో లింగేశ్వరెడ్డి,బీసీ వెల్ఫేర్ నాగేశ్వర్రావు అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పూర్వ విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారి తీపిజ్ఞాపకాలతో తామూ పాలుపంచుకునే ఆలోచనతో విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని సీతమ్మదార ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో 1982-2018 వరకూ పాఠశాలలో చదువును అభ్యసించిన విద్యార్థులతో ఆత్మీయసమ్మేళనం ఏర్పాటుచేశారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరగానే ఆనందంతో కన్నీటి పర్యంతమయ్యారు. పూర్వ స్మృతులను తలచుకుంటూ ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబనేపద్యం, ఎక్కడ స్థిరపడ్డారు, ఏమిచేస్తున్నారు ఇలాంటి కుసల ప్రశ్నలతో ప్రాంగణం కళకళలాడింది. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాలంతో పరుగులుపెడుతున్న ఈ స్పీడుయుగంలో పాత విద్యార్థులంతా సంవత్సరానికి ఒక్కసారైనా కలిస్తే కొం త ఆటవిడుపుగా వుంటుందన్నారు. ప్రతిసంవత్సరం ఈకార్యక్రమం నిర్వహి స్తామన్నారు. ఈకర్యాక్రమంలో ఉన్నతస్థానాల్లో వున్న విశాఖ జాయింట్ కలెక్టర్ డాక్టర్ సిరి, ప్రముఖవైద్యుడు మురళీదర్,డాక్టర్ శ్రీకాం త్,ఇన్‌కంటాక్స్ అధికారి మోహన్‌చంద్ తదితరులతో పాటు అధికసంఖ్యలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఫాదర్లు ఆనంద్‌ప్రకాష్,సిహెచ్ విజయకుమార్, రెడ్డిజోసెఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు



పలువురు ప్రముఖులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

అందరికీ సమన్యాయం జరగాలి

అణగారిన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షుడు తోట రాజీవ్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: అణగారిన వర్గాలందరికీ ఆర్థిక సామాజిక న్యాయం జరగాలని అణగారిన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షుడు తోటరాజీవ్ తెలిపారు. శనివారం అణగారిన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పౌరగ్రంథాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు 85శాతం మంది వున్నామని దనికులు కేవలం 15శాతం వుండి తమ ఓట్లతోగెలిచి అధికారాన్ని అందిపుచ్చుకుని తమకు మొండిచెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో తామంతా ఏకమై నాయకులకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది ఐఎం అహ్మద్ మాట్లాడుతూ గత 70సంవత్సరాలుగా తప్పిదాలు జరుగుతూనే వున్నాయని, అణగారిన వర్గాలు అణగారిన వారిగానే మిగిలిపోతున్నారని ఇప్పటికైనా ఐకమత్యంగా పోరాడాలన్నారు. ఆదిపత్యదోరణి, పెట్టుబడిదారీ వ్యవస్తలను పెంచిపోషించేప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా అందరం కలిసి పోరాడాలన్నారు. ఈకార్యక్రమం లో ప్రొఫెసర్ కె చలం, పిఎస్ రాజు, డాక్టర్ ఏడమ్స్, కెవి రమణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తోట రాజీవ్

వీసీ మాటలు శోచనీయం

జనవిజ్ఞాన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి మూర్తి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఇటీవల జలందర్‌లో జరిగిన 2019 సైన్స్ కాంగ్రెస్ సదస్సులో ఏయూవీసీ ప్రసంగించిన ఉపన్యాసం అత్యంత శోచనీ యమని జన విజ్ఞాన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి చిలకా మూర్తి తెలిపారు. శనివారం పౌంగ్రంథాలయంలో జనవిజ్ఞాన ఐక్యవేదిక ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీసీ వ్యాఖ్యానించిన కౌరవులు టెస్టుట్యూబ్ బేబీలని, విష్ణుచక్రం క్షిపణి టెక్నా లజీలని పోల్చడం అత్యంత బాదాకర విషయమన్నారు. ఈకార్యక్రమంలో వై నూకరాజు,చంద్రమౌళీ, సంతోష్‌కు మార్, జ్ఞానానంద్, కెవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిలకా మూర్తి

సంచలన వార్తాపత్రిక
లీడర్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, శుక్ల పక్షం
శు. సప్తమి రా.11-42 వరకు
ఉత్తరాభాద్ర ప.11-07 వరకు
వర్జ్యం రా.12-00 నుండి1-43 వరకు
దు.ము: సా. 4-02 నుండి 5-02 వరకు
రా.కా: సా.4-07 నుండి5-47 వరకు

విశాఖపట్నం | ఆదివారం 13 -1-2019

ఈ వివాదం ఆగదా...?

మనదేశంలోని అత్యున్నత దర్యాప్తు సంస్థల్లో సీబీఐ ఒకటి. కీలక కేసుల్లో రాష్ట్రాల్లోని పోలీసుల దర్యాప్తుతో సరిగ్గా న్యాయం జరగదేమోనని సందేహాలు తలెత్తితే అందరి చూపులు ఆ సంస్థవైపే మళ్లుతాయి. అలాంటి సీబీఐలో ఉన్నతాధికారుల అంతర్గత కలహాలు ఇటీవల ప్రకంపనలు సృష్టించాయి. సంస్థ ప్రతిష్ఠను మసకబార్చేలా మారాయి. చివరకు సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మను పదవి నుంచి తొలగించడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి నియామకాల కమిటీ అంతర్గత కలహాలకు తెరదించింది. అయితే - ఈ వ్యవహారం అంతటితో ముగిసిపోలేదు. పదవి నుంచి తప్పించడం ద్వారా తనకు షాకిచ్చిన ప్రధాని మోదీకి అలోక్ వర్మ రిటర్న్ షాక్ ఇచ్చారు. కనీసం తన వాదన వినకుండానే వేటు వేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. సహజ న్యాయసూత్రాలను ప్రధాని విస్మరించారంటూ విమర్శించారు. అవినీతి ఆరోపణల కేసులో ఇరుక్కొని దర్యాప్తు ఎదుర్కొంటున్న సీబీఐ ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ అస్థానా చేసిన ఫిర్యాదు ఆధారంగా తనపై చర్యలు తీసుకోవడాన్ని ఆక్షేపించారు. సీబీఐ చీఫ్ పదవి నుంచి తప్పించిన అనంతరం ప్రభుత్వం అలోక్ వర్మను ఫైర్ సర్వీస్ - సివిల్ డిఫెన్స్ - హెూంగార్డుల శాఖ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. అయితే - ఆ బాధ్యతలు స్వీకరించేందుకు అలోక్ నిరాకరించారు. ప్రభుత్వ భిక్ష తనకు అక్కర్లేదన్నట్లుగా ఆ పదవిని తిరస్కరించారు. తాను పదవీ విరమణ పొందినట్లు పరిగణించాలని కోరారు. తద్వారా తనను పదవి నుంచి తప్పించిన మోదీకి రిటర్న్ షాక్ ఇచ్చారు. ఆలోక్ వర్మ 1979 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. అరుణాచల్ ప్రదేశ్-గోవా-మిజోరాం కేంద్ర పాలిత ప్రాంత (ఏజీఎంయూటీ) క్యాడర్‌కు చెందినవారు. వాస్తవానికి 2017 జులై 31లో ఆయన పదవీ విరమణ పొందాలి. అంతకుముందే అదే ఏడాది జనవరిలో సీబీఐ చీఫ్గా విధుల్లో చేరారు. సీబీఐ చీఫ్ పదవీకాలం రెండేళ్లు ఫిక్స్ గా ఉంటుంది. దీంతో ఆయన సర్వీస్ ను పొడిగించారు. ఈ నెల 31న అలోక్ పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఇప్పుడు ఆ పదవిని కోల్పోయిన నేపథ్యంలో తాను వెంటనే పదవీ విరమణ చేసినట్లు పరిగణించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇదిలా ఉండగా, సీబీఐ డైరెక్టర్‌గా అలోక్‌వర్మ పునర్నియామకంపై రచ్చ బాగానే జరిగింది. ఓ వైపు కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ పట్టుదలకు పోయి మరీ ఆయన్ని మళ్లీ సీటెక్కకుండా చూసింది. దానికి ప్రతిగా అన్నట్లుగా అలోక్‌వర్మ సైతం పదవికి రాజీనామా చేసి మోడీ సర్కార్‌కు సవాల్ విసిరారు. ఇపుడు అలోక్‌వర్మ ప్రభుత్వం వద్ద పనిచేసే అధికారి కాదు, ఆయన ఇపుడు సర్వ స్వతంత్రుడు. అందువల్ల రానున్న రోజులలో అలోక్‌వర్మ ఏ రకంగా మోడీ మీద విరుచుకుపడతారో చూడాలి. ఎందుకంటే ఇపుడు వచ్చేవి ఎన్నికలు, పైగా, విపక్షాల మద్దతు అలోక్‌వర్మకు సంపూర్ణంగా ఉంది. అందువల్ల ఎన్నికల వేళ మోడీని ఢీ కొట్టేందుకు ప్రతిపక్షాలకు అలోక్‌వర్మ ఓ ఆయుధంగా మారినా ఆశ్చర్యపోవనసరంలేదు. అంటే ఆలోక్‌వర్మ అధ్యాయం ఇపుడు ముగిసిందా అంటే సమాధానం ప్రస్తుతానికి లేదూ అనే వస్తుంది.

రుణమాఫీ పరిష్కారం కానే కాదు...!!

రైతులను దోచుకుంటున్న వారికి తిండి ఎలా వంటబడుతుందో అర్థం కావడం లేదు. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ కూడా తన వాగ్దానాన్ని నెరవేర్చుకోలేదు. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. కొన్ని చోట్ల రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టబడతో పాటు రాయితీ విత్తనాలు, ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేందరియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. అన్ని చోట్లా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా రైతుల విషయంలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది.



స్వాతంత్ర్యం లభించి 70సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్ధంగా ఉంటున్నారు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ ద ృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అవసరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్ట పోతున్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. రైతులను దోచుకుంటున్న వారికి తిండి ఎలా వంటబడుతుందో అర్థం కావడం లేదు. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ కూడా తన వాగ్దానాన్ని నెరవేర్చుకోలేదు. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. కొన్ని చోట్ల రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టబడతో పాటు రాయితీ విత్తనాలు, ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేందరియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. అన్ని చోట్లా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా రైతుల విషయంలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది. మనరైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూసినంతకాలం ఈ సమస్యలకు పరిష్కారం ఉండదన్నది అంతా గుర్తెరగాలి. రైతులను కూడా పరిశ్రమల వర్గాలలో సమానంగా గౌరవం ఇవ్వాలి. వారిని సమాదరించాలి. వారు లేకపోతే మానవుని మనుగడే లేదన్న సత్యాన్ని అంతా గుర్తెరగాలి.

సంక్రాంతి జిలుగులు

పుడమి తల్లి నవ్వుతోంది
పాడి పంటలతో వెలుగుతోంది!
తెలుగిళ్లు మెరుస్తున్నాయ్
వెలుగుల్ని రువ్వుతున్నాయ్!!
భోగి కనుమలు తోడుగ రాగ
ముక్కనుమ కూడా వేదిక
కాగా...
పిల్లా పెద్దా గొడ్డు గోదా
అన్నీ అంతా అందారూ
మురిసిపోతున్నారు!!!
అందాలు ఆనందాలు
సంతసాలు సంరంభాలు
ఉత్సాహాలు, ఉల్లాసాలు దశ
దిశలు నలుదెసలు
వెలుగులవుతున్నాయ్!
జిలుగులవుతున్నాయ్!!
గొబ్బెమ్మలు డుడు
బసవన్నలు
'రయ్' మని ఎగిసికెళ్లే
కోడిపుంజులు
హరిదాసు తత్వాలు బుడబుక్కల
బూచోళ్లు
అల్లుళ్ల అలకలు మరదళ్ల
సొగసులు
అన్నీ ఒకటవతున్నాయ్
అంతా ఒకటవుతున్నాయ్.
భూమాత గోమాత
పూజింపబడుతున్నాయ్
ముంగిట్ల రంగవల్లులు
తారాడుతున్నాయ్
పిల్లలు పెద్దలు నచ్చే పండగ
పెద్దల్ని కొలిచే పండగ
వెలుగుల పండగ జిలుగుల
పండగ!
తెలుగు జిలుగుల
వెలుగుల పండగ!!



- రమాప్రసాద్
ఆదిభట్ల
విశాఖపట్నం

పురాణ వ్యక్తులు - పూర్వజన్మలు



పూర్వజన్మలో చేసిన పాపమైనా పుణ్యమైనా అనుభవించితీరవలసిందే. పశు జన్మలో పాపపుణ్యాలు సంపాదించేవీలు అంతగా ఉండదు. ఆ పశుజన్మను నెత్తినా కూడా ఏ దేవాలయానికి ఇటుకలు మోయడమో లేక దుంగలు మోయడమో, భూమిని దున్నడం లాంటి పనులు నిర్వర్తించినపుడు ఆ పశు జన్మలో పుణ్యరాశిని భగవంతుడు పెంచుతాడు.
దేవతలు కూడా పాపపుణ్యాలను ఆర్జించుకునే శక్తి తక్కువ కలవారే. ఎందుకంటే వారికి పుణ్యరాశి పెంచుకునే శక్తి లేదుకానీ వారి చేతల వల్ల పాపం గుట్టలుగా పేరుకుపోతుంది. దేవతలై ఉండి కూడా ఇతరులకు కీడు కానీ చేస్తే లేక సజ్జనులు, సాధువులు తపస్సు చేసుకొంటూ ఉన్నపుడు భంగం చేయడమో లేక ఏవిధంగా నైనా వారిని బాధించితే వారికి పాపం తప్పక చుట్టుకుంటుంది. ఇంద్రునికి చుట్టుకున్న పాపాలను మనం పురాణ ప్రవచనాల్లో వింటూ ఉంటాం కదా. ఇలా వచ్చినవే ఆ పాపాభాండాలు. మానవ జన్మలో మాత్రమే వివేకంతో పనులు చేస్తే పుణ్యపాపమూ పెరగడమో తరగడమో జరుగుతుంది. వ్యాసుడు మానవులను జాగృతులుగా ఉంచడానికి పరులను పీడించడమే పాపమని, ఇతరులకు మేలు చేయడమే పుణ్యమని చెప్పాడు. కానీ కొందరు అజ్ఞానం వల్లనో, అవివేకంవల్లనో జన్మతః వచ్చిన వాసనవల్లనో ఇతరులను నొప్పిస్తారు. కాలంతరంలో వారిని విధి నొప్పించక మానదు. ఇది తెలిసినా వారి ఇష్టానుసారం ప్రవర్తిస్తాం అంటే అది వారి పూర్వజన్మ కర్మేసుమా అనుకోక తప్పదు.
పూర్వం క్షీరసాగర మధనం జరుగుతున్న కాలంలో కాలనేమి అనే రాక్షసుడు విష్ణువుతో యుద్ధానికి వచ్చాడు. రాక్షసుడు కనుక ఆ కాలనేమిని మహావిష్ణువు సంహరించివేశాడు. రాక్షస గురువు శుక్రాచార్యుడు దీనిని చూశాడు. అసురులను రక్షించే బాధ్యత నాది అనుకొన్న శుక్రుడు తనకు తెలిసిన మ ృతసంజీవని విద్యద్వారా కాలనేమి బతికించాడు. శుక్రాచార్యుని వలన బతికిన కాలనేమిలో విష్ణువును జయించాలన్న దురుద్దేశం కలిగింది. సజ్జనులను సాధువులను వాళ్లేకాదు స ృష్టిపాలనాకార్యాన్ని చేసే పరమాత్మను జయించాలనుకోవడం - అసుర బుద్ధి! ఆ బుద్ధితో బాగా ఆలోచించి బ్రహ్మ కోసం తపస్సు ఆచరించాడు. కఠినమైన తపస్సు చేయాలన్న ద ృక్పథం కలిగింది. వెంటనే కేవలం గరిక రసం మాత్రమే ఆహారంగా తీసుకొంటూ కాలనేమి అనేక వేల యేండ్లు తపస్సు బ్రహ్మకోసం తపస్సు చేశాడు. చివరకు బ్రహ్మ ప్రత్యక్షం అయ్యాడు. కాలనేమిని వరం కోరుకోమంటే నేను మృత్యుంజయుడు కావాలని కోరుకున్నాడు.

దిన ఫలాలు

ఆదివారం 13-1-2019

మేషం: బంధుమిత్రుల రాకతో ఖర్చులు అధికమవుతాయి. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో శ్రమాధిక్యత తప్పదు. విరామ కాలక్షేపాల ద్వారా ఊరట పొందుతారు.

వృషభం: దంపతుల మధ్య ముఖ్యమైన విషయాలు చర్చకు వస్తాయి. అందరితో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. అనుకున్న పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు.

మిథునం: ప్రముఖులతో పరిచయాలు, నూతన బంధుత్వాలు ఏర్పడతాయి. అంతగా పరిచయం లేని వారికి ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం.

కర్కాటకం: రహస్య విరోధులు అధికం కావడంవల్ల రాజకీయాల్లో వారికి ఆందోళన తప్పదు. మీ అలవాట్లు, బలహీనతలు ఇబ్బందులకు దారితీస్తాయి.

సింహం: కుటుంబ అవసరాలు పెరగడంతో అదనపు సంపాదన దిశగా ఆలోచనలు చేస్తారు. చేపట్టిన పనులలో స్వల్ప ఆటంకాలు ఎదురైనా నెమ్మదిగా పూర్తి చేస్తారు.

కన్య: ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో మెళుకువ అవసరం. సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.

తుల: ఖర్చులు, సమయానికి ధనం సర్దుబాటు కాకపోవటం వల్ల ఒకింత ఇబ్బందులు తప్పవు. బంధుమిత్రుల కలయికతో నూతన ఉత్సాహం చోటు చేసుకుంటుంది.

వృశ్చికం: ఆర్థికంగా ఎదగడానికి మీరు చేసే యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇతరులకు పెద్ద మొత్తంలో ధనసహాయం చేసే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి.

ధనస్సు: వ్యాపారాభివృద్ధికి చేయు క ృషిలో రాణిస్తారు. మీ అభిరుచికి తగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కొన్ని సమస్యలు చిన్నవే అయిన మనశ్శాంతి దూరం చేస్తారు.

మకరం: స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, ప్రోత్సాహం లభిస్తాయి. రేపటి గురించి ఆందోళన చెందుతారు. మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది.

కుంభం: వ్యాపార రంగాలలో వారికి గణనీయమైన అభివ ృద్ధి. బంధుమిత్రుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. వివాదాస్పద విషయాలకు దూరంగా ఉండండి.

మీనం: మీకు అత్యంత సన్నిహితులైన ఒకరు మీకు చాలా వేదన కలిగిస్తారు. స్త్రీలకు షాపింగ్‌లో ఏకాగ్రత అవసరం. మీరు ప్రేమించే వ్యక్తితో మరింత ఆనందన్ని పొందుతారు.

సంక్రాంతి శోభలు



రంగు రంగుల ముగ్గుల హరివిల్లులతో శోభించే సంక్రాంతి
కొత్త అల్లుళ్లు, కుమార్తెలతో
తల్లిదండ్రుల సంబరాలు
జరుపుకునే సంక్రాంతి
చూడముచ్చటి గంగిరెద్దు
విన్యాసాలు, కోడిపందాలు,
ఇంటిముంగింట గొబ్బెమ్మలతో
ఆటలాడే నవయవ్వన వనితలు
ముసిముసి నవ్వులతో చిన్నారుల భోగిపండ్ల ముచ్చట్లు - పుష్యమాసంలో
వచ్చిన చల్లనిగాలులను భోగిమంటలతో జనులు ఉత్సాహపడుదురు.
హరిదాసు కీర్తనలతో సంక్రాంతి వెలుగులు పల్లెపల్లె శోభించును.
కవితా గోష్ఠులతో సాహితయీ రసజ్ఞుల ఆనందడోలికల్లో ఉండే సంక్రాంతి
సంక్రాంతినాటికి వచ్చిన ధాన్యపురాసులతో కళకళలాడే రైతులు
జీవితాలలో వెలుగులు వెదజల్లే నవ వసంతాల సంక్రాంతికి స్వాగతము

రచయిత :
నడితోక శేషసూర్యసాయి.,
బికాం.,


బ్లూబెర్రీలతో డయాబెటిస్, గుండె జబ్బులకు చెక్..!



బ్లూ బెర్రీలలో మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిలో విటమిన్ బి,సి,ఇలతోపాటు విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ మనకు ఆరోగ్యకర ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూ బెర్రీలను తరచూ తినడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. డిప్రెషన్ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. బ్లూబెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువే. ఇవి శరీర కణజాలాన్ని నాశనం కాకుండా రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారిన పడకుండా చూసుకుంటాయి. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను బ్లూబెర్రీలు తగ్గిస్తాయి. గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటాయి. బ్లూబెర్రీలు మానసిక ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. మెదడును చురుగ్గా ఉండేలా చేస్తాయి. నిత్యం బ్లూబెర్రీలను తీసుకోవడం వల్ల వృద్ధాప్యంలో మతిమరుపు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. డయాబెటిస్ ఉన్నవారు బ్లూబెర్రీలను తీసుకోవడం మంచిది. వీటిలో ఉండే యాంటీ డయాబెటిక్ ఎఫెక్ట్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రిస్తాయి. శరీరం ఇన్సులిన్‌ను ఎక్కువగా గ్రహించేలా చేస్తాయి. దీంతో టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అలాగే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు బ్లూ బెర్రీలను తింటే మంచిది. ఇక వ్యాయామం చేసేవారు బ్లూబెర్రీలను తింటే కండరాలు త్వరగా నిర్మాణమవుతాయి.

చరిత్రలో - జనవరి-13

1610 : గెలీలియో బృహస్పతి నాలుగవ ఉపగ్రహమైన కాలిస్టో ను కనుకొన్నాడు
1879 : 'లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్‌జోన్స్‌జననం.
1888 : వాషింగ్టన్ నగరంలో నేషనల్ జాగ్రఫిక్ సొసైటీ స్థాపించబడింది.
1919 : ఆంధ్ర ప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి జననం.
1930: వాల్ట్ డిస్నీ స ృష్టించిన కార్టూన్ పాత్ర 'మిక్కీ మౌస్' కామిక్ స్ట్రిప్ తొలిసారి ఓ పత్రికలో ప్రచురితమైంది.
1938 : శాస్త్రసాంకేతిక విషయాలను చర్చి పెద్దలు అంగీకరించని కాలంలో డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతానికి చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ ఆమోదం లభించింది.
1948: గాంధీజీ తన చిట్టచివరి నిరాహారదీక్ష చేపట్టాడు. హిందూ, ముస్లిముల సమైక్యత కోరుతూ కలకత్తాలో ఈదీక్షకు పూనుకున్నాడు.
1949 : భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ జననం.
1977 : ఆంగ్ల సినీనటుడు ఒర్లాండో బ్లూమ్ జననం.
1983 : భారతీయ సినిమా నటుడు ఇమ్రాన్ ఖాన్ జననం.



చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకా లోని సిర్‌పుర గ్రామములో జన్మించారు. పెద్దమంగళారంలో అని మరికొందరి కథనం. ఇతని తండ్రి మర్రి లక్ష్మారెడ్డి. చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందారు. విద్యార్థిగా ఉన్న రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించారు. ఇవే కాక అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కృతిక సంస్థలలో చురుకుగా పాల్గొనేవారు. ఇతను ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాదకత్వం వహించారు. అంతే కాక అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించారు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నాడు. డిసెంబర్ 2,1996లో చెన్నారెడ్డి మరణించారు. ప్రస్తుతం చెన్నారెడ్డి సమాధి హైదరాబాదులో ఇందిరా పార్కు ఆవరణలో ఉంది.

పరమేశ్వర మహిమలు

మహాభారతం



అర్జునునికి నిద్ర రాలేదు. దాంతో శిబిరం బయటకు వచ్చి అటూఇటు నడవసాగాడు. వ్యాసుడు ప్రత్యక్షమయ్యాడతనికి. వేదవిజ్ఞానరాశి కృష్ణ ద్వైపాయన మహర్షి తలవని తలంపుగా అలా సాక్షాత్కరించడంతో నమస్కరించి అతనికి అర్ఘ్య పాద్యాది పూజలు అర్పించి ఇలా విన్నవించాడు అర్జునుడు.

"మహర్షి! నేను యుద్ధం చేస్తున్నప్పుడు నాకొక అద్భుత సంఘటన కనిపిస్తోంది. ఎవరో దివ్య పురుషుడు భూమిని అంటక దివ్యంగా వెలిగిపోతూ త్రిశూలాన్ని పట్టుకుని నా ముందు యథేచ్ఛగా విహరిస్తున్నాడు. ఆ త్రిశూలం నుండి అసంఖ్యాక శూలాలు వెలువడుతూ అనుక్షణం శత్రువుల శీర్షాలు ఖండిస్తున్నాయి. తర్వాతే నా బాణాలకు వారు నేల కూలుతున్నారనిపిస్తోంది. ఆ మహాపురుషుడు ఎవరయి ఉంటాడు? ఎందుకలా నా ముందుంటున్నాడు? వివరించగలరా""ఆ మహాపురుషుడు ఎవరో కాదు, ఆదిపురుషుడు. శివుడు. భక్త సులభుడు" చెప్పాడు వ్యాసుడు. అంతేకాదు, అర్జునునికి దక్షాధ్వర ధ్వంసం, త్రిపుర దాహం మొదలయిన పరమేశ్వర లీలలు కూడా చెప్పి, మహాదేవ, పరమశివ, పశుపతి మహేశ్వర నామాలు ఉపదేశించాడు. వాటి సంపూర్ణ పరమ రహస్యాలను కూడా వివరించాడు."ఆ పరమేశ్వరుడే యుద్ధరంగంలో నిన్ను కాపాడుతున్నాడు. అతనే స్వయంగా శత్రువులను నాశనం చేస్తున్నాడు. ఒకప్పుడు నువ్వు చేసిన తపస్సుకు మెచ్చి ఆ పరమశివుడు నీకు దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు. దాంతో సంతృప్తి పడక నిన్ను క్షణ క్షణం వెన్నంటి ఉంటున్నాడు. ఆ రకంగా తన భక్తిపరాధీనత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. అదృష్టవంతుడివి అర్జునా! నువ్వు చాలా అదృష్టవంతుడివి! నీకా మహాదేవుడు అఖండ ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తున్నాడు" అన్నాడు మళ్ళీ.శివుని కటాక్షానికి నోచుకున్న అర్జునుడు అందుకు ఎంతగానో ఆనందించి ఆ పరమేశ్వరుని ధ్యానించి పులకించి పోయాడు. తర్వాత వ్యాసుని పాదాలకు నమస్కరించాడు. అర్జునుని అభిమానంగా లేవనెత్తి "సుఖీభవ" అన్నాడు వ్యాసుడు. అదృశ్యమయ్యాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి

విశాఖపట్నం
ఆదివారం 13-1-2019

పేదల మనసెరిగిన నేత చంద్రబాబు


మాట్లాడుతున్న బుద్ద నాగజగదీష్

- ❖ అన్ని వర్గాల ప్రజల్లో సంక్రాంతి తెచ్చిన ముఖ్యమంత్రి
- ❖ పింఛన్ల రెట్టింపుతో నిరుపేదలకు బతుకు భరోసా
- ❖ ప్రతీ ఇంటికి 'స్మార్ట్' ఫోన్
- ❖ ఒక్కో డ్వాక్రా మహిళకు రూ.10 వేలు
- ❖ పాడిపశువులకు రూ.30 వేలు భీమా
- ❖ ఆటో, ట్రాక్టర్లకు టాక్స్ రద్దు
- ❖ చరిత్రలో ఏ సీఎం ఇంతటి సాహాసం చేయలేదు
- ❖ టీడీపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రజల జీవితాల్లో నిజమైన సంక్రాంతి వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా రాష్ట్ర చరిత్రలో మనుపెన్నడు లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు ప్రకటించి చంద్రబాబు మనసెరిగిన నేతగా మరో సారి ఖ్యాతిగాంచారని టీడీపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. అనకాపల్లి పట్టణంలో శనివారం ఉదయం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో వృద్దులు,వికలాంగులు, వితంతువులకు ప్రభుత్వం ఇచ్చే ఫించన్ ఒకేసారి రెట్టింపు చేస్తూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడంతో ఈ సంక్రాంతి పండగ నిరుపేదకుటుంబీకుల్లో నిజమైన పండగ తెచ్చిందన్నారు..సామాజిక పింఛన్లు రెండింతలు చేస్తూ చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం వలన లక్షలాది మంది పేదల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలలో పేదలు ఎక్కువగా ఉన్నారని, వారందరికి ఈ నిర్ణయం ఎంతగానో మేలు చేకూరుస్తుందన్నారు. 2014 సంవత్సరానికి ముందు వృద్దులు, వితంతువులకు 200 రూపాయలు, వికలాంగులకు 500 రూపాయలు పింఛను మాత్రమే అందేదని, అయితే ఈ పింఛను వారికి ఏవిధంగా సరిపోయేది కాదని, దీనిని గమనించిన సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే 200 రూపాయలను వెయ్యి రూపాయలకు, 500 రూపాయల వికలాంగుల పింఛన్‌ను 1,500ల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. దీంతో అందరి జీవితాలలో ఆనందం వెల్లువిరిసిందన్నారు. అయితే ఇప్పుడు 2019 జనవరి నుంచి ఆ పింఛన్లను మరింత రెట్టింపు చేస్తూ ఇస్తామని చెప్పడంతో పింఛన్‌దార్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సాహోసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో చంద్రబాబుకు మరెవరు సాటిరారని అన్నారు. ఎలాంటి ఆధారం లేకుండా కేవలం ఫించన్ మీదే ఆధారపడి జీవిస్తున్న లబ్ధిదారుల జీవితాల్లో దీని ద్వారా ఆశలు చిగురిస్తున్నాయన్నారు. చంద్రబాబు ఇచ్చే రూ. 2 వేల ఫించన్, రేషన్‌కార్డుతో స్వతహాగా తమ బతుకు తాము బతకవచ్చునన్న ధీమా ,ఆత్మస్థైర్యంలో పేదల్లో మరింత పెరిగిందన్నారు. అలాగే అన్ని వర్గాలకు ఉపయోగపడేలా మరిన్ని మంచి నిర్ణయాలు చంద్రబాబు త్వరలోనే ప్రకటించారన్నారు. మాటకు నిలబడే చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలకు మేలైన కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. పాడి పశువులకు 30 వేల రూపాయలు భీమా ప్రకటించారని తెలిపారు. డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు చొప్పున అందచేస్తున్నట్టు తెలిపారు. ఇంటింటికి స్మార్ట్‌ఫోన్ అందచేయనున్నట్టు తెలిపారు. ఆటోలు,ట్రాక్టర్ల కొనుగోలు చేసుకునేవారికి పన్ను మినహాయింపు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దీని మూలగా రైతులు,నిరుద్యోగులకు ఎంతో ఊరట కలిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేనంత సాహాసాన్ని చంద్రబాబునాయుడు చేశారన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం మిన్నునంటుతోందన్నారు. టీడీపీకి ప్రజలు మరింతగా ప్రశంసిస్తున్నారన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి


వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల యువత మేలుకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జాజుల రమేష్ మాట్లాడుతూ యువత వివేనందుడిని ఆశయసాధ నకు, ఆయలనిచ్చిన సలహలను, సూచనలను ఆదర్శంగా తీసుకొని నడుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు చందశ్రేఖర్, మద్దాల ఫణేంద్ర, యేనుగంటి చంద్రశేఖర్, జనపాల ధర్మ, గైపూరి రాజు, పలకా వాసు, జోగుల రాజు, పెదిరెడ్డి సూర్య, ఆకుల సంతోష్ పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో... స్వామి వివేకానంద 156 జయంతి వేడుకలను పురస్కరించుకొని భారత వికాష్ పరిషత్ ప్రెసిడెంట్ వంకాయల ఈశ్వరరావు ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ శీల్లా గోపాలరావు, బీవీ రాజు, వై.కేశవరావు, దాడి నూకరాజు, రాజారావు, వర్మ పాల్గొన్నారు.

నవోదయ స్కూలులో... నవోదయ స్కూలులో కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ ఆధ్వర్యంలో కరస్పాండెంట్ కాండ్రేగుల అచ్చియ్య ఆధ్వర్యంలో వివేకాంద జయంతిని పురస్కరించుకొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోయిలాడ శివాజీ, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... స్వామి వివేకానంద జయంతిని శనివారం పట్టణంలో పూర్ణసాయి వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ముందుగా కళాశాల వ్యవస్థాపకులు ఏవీ రెడ్డి నాయుడు స్వామి వివేకాంద చిత్రపటానికి పూలమాలలు వేసి అయిన భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచదేశాలకు చాటిచెప్పిన చికాగో సమావేశ వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌లో స్వచ్ఛభారత్



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: స్వచ్ఛ్ బ్రాండిక్స్ ఆధ్వర్యంలో 54వ స్వచ్ఛ బ్రాండిక్స్ క్లీన్ అండ్ గ్రీన్ శనివారం జరిగింది. బ్రాండిక్స్ నిర్వహించే "స్వచ్ఛ బ్రాండిక్స్"లో శనివారం హౌస్ కీపింగ్ స్టాఫ్ తో పాటు మిగిలిన కొద్ది ఉద్యోగులు కూడా అందులో పాల్గొని మెయిన్ గేట్ నుండి చుట్టుపక్కల పరిసరాలన్నీ కూడా చెత్తాచెదారాన్ని తీసివేసి పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ విధంగా ప్రతీ శనివారం చేయడం వలన బ్రాండిక్స్ సంస్థ మెయిన్ గేట్ నుండి చుట్టుపక్కల కిలోమీటర్ పరిసరాల వరకు దాదాపుగా చాలా పరిశుభ్రంగా ఉండడానికి దోహదపడుతున్నదన్నారు. ప్రతి ఒక్కరు కూడా వారు పని చేసే స్థలాన్ని చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలని ప్రతి ఉద్యోగి శుభ్రంగా ఉంచుకోవాలనే నినాదంతో స్వచ్ఛ బ్రాండిక్స్ కార్యక్రమం ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి ఒక్కరూ తమ తమ వారు ప్రదేశాల్లో చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు బ్రాండిక్స్ ఉద్యోగులు. ప్రతి శనివారం ఇందులో అందరూ భాగస్వామ్యులు కావాలని బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరస్వామి పిలుపునిచ్చారు.

27న బ్రాండిక్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం


బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ స్వామి

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: బ్రాండిక్స్ వారి నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం ఈనెల 13 జరగనున్న కార్యక్రమం సంక్రాంతి పండగ సందర్భంగా కంటి వైద్య శిబిరాన్ని ఈనెల 27వ తేదీన కంటి ఉచిత వైద్య శిబిరం జరిపిస్తామని బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ జిల్లా గ్రామానికి ప్రజలంతా ఈనెల 27న జరగనున్న కంటి వైద్య శిబిరానికి అందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు. బ్రాండిక్స్ ద్వారా ఉచిత సేవలు అందుకున్న ప్రజలందరికీ సంక్రాంతి శభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పర్వదినం వారి వారి కుటుంబాల్లో సాంప్రదాయికంగా వస్తున్న సంక్రాంతి పండుగ ఆనంద సంతోషాలతో జరుపుకోవాలని దొర స్వామి తెలిపారు.

కరాటే విజేతలకు మెడల్స్ అందజేత


విజేతలకు మెడల్స్ అందిస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్‌లీడర్ : త్వరలో జరగనున్న 2020 ఒలింపిక్స్ క్రీడా పోటీల్లో భారత్ నుండి పాల్గొని కరాటేలో మరిన్ని మెడల్స్ సాధించేలా ప్రతి క్రీడాకారుడు సన్నద్ధం కావాలని కెన్యూరియో కరాటే అసోసియేషన్ అధ్యక్షులు డా. కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. ఈ నెల వెస్ట్ బెంగాల్ కరక్పూర్‌లో జరిగిన జాతీయ స్దాయి కరాటే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పాల్గోన్న కెన్యూరియో కరాటే విద్యార్దులు 4 గోల్డ్,6 సిల్వర్,1 బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్దులకు అసోషియేషన్ అధ్యక్షులు డా కరణంరెడ్డి నర్సింగరావు, అతర్జాతీయ కోచ్, అసోషియేషన్ సెక్రటరి కె సుమన్, నేషనల్ కోచ్ మోదునాయుడు, సీనియర్ కోచ్ ధనుంజయ చేతుల మీదుగా కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్దులకు దృవపత్రాలతో పాటుగా మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడిన కరణంరెడ్డి నర్సింగరావు క్రీడలే విద్యార్దులకు ధశ దిశలుగా ఉన్నాయని తెలిపారు. విద్యతో పాలుగా క్రీడలూ విద్యార్దుల జీవితాలను ఉన్నత స్దానానికి చేర్చుతాయని ఆయన తెలిపారు. కెన్యూరియో కరాటే అసోషియేషన్‌కు జాతీయ స్దాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దానికి కారణం మంచి క్రీడాకారులను తీర్చి దిద్దుతున్న కోచ్‌లు అని తెలిపారు. సుమన్ జాతీయ స్దాయిలో కోచ్‌గా ఉంటూ వేలాది మంది విద్యార్దులను క్రీడా కారులుగా తీర్చి దిద్దుతున్నారని ఆయన తెలిపారు. ఒలింపిక్స్‌లో పాల్గోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి అయ్యన్న కృషి: ఎంపీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి శ్రీనివాసరావు

నాతవరం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎంతో కృషి చేస్తున్నారని అనకాపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాతవరం పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టమ్‌ను మంత్రి అయ్యన్నపాత్రుడుతో కలిసి ఎంపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రూ.10లక్షలతో నాతవరం పిహెచ్‌సికి అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామాన్ని మంత్రి అయ్యన్న ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి నర్సీపట్నం నియోజకవర్గం జరిగిందన్నారు. అనంతరం మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గతంలో పిహెచ్‌సిని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చానని, దీనిలో భాగంగానే రోగులు కూర్చోవడానికి షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. రూ.6లక్షలతో పిహెచ్‌సిలో ఆపరేషన్ థియేటర్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. పిహెచ్‌సి ఆవరణలో పార్కు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రూ.8లక్షలు ఇచ్చారన్నారు. అనంతరం నాతవరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనా రాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాశపు అప్పారావు, తాండవ జలాశయ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, పిహెచ్‌సి సిబ్బంది, మండలశాఖల అధికారులు పాల్గొన్నారు.

డైట్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు


పతాంగుల ఉత్సవంలో పాల్గొన్న కరస్పాండెంట్ రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక దాడి ఇంజనీరింగు మరియు సాంకేతిక విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ముందుగానే ప్రారంభమయ్యాయి. ఈ సంబరాలలో భాగంగా విద్యార్థులకు మొదటి రోజు వంటల పోటీలు నిర్వహించబడ్డాయి. రెండవ రోజు ముగ్గుల పోటీలు, పాట్ పెయింటింగ్, కైట్స్ ఫ్లయింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా శ్రీమతి దాడి పద్మావతి, ఛైర్ పర్సన్, శారదా ఎడ్యుకేషనల్ ట్రస్టు, శ్రీమతి పి. శ్రీదేవి, మెంబర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ, శారదా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు విచ్చేసి సుమారు 40,000 రూపాయలు విలువగల బహుమతులను విజేతలకు అందజేశారు. సంబరాలలో రెండవ రోజు కళాశాల క్రీడా మైదానంలో విద్యార్థులకు రంగు రంగుల గాలి పటాలను ఆనందోత్సవాల నడుమ కేరింతలతో ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.యస్. నాగప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి యేటా సంక్రాంతి సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీ అని తెలుపుతూ విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా॥ కె.యస్.ఈశ్వరరావు, డి.యల్.సి.సి. కన్వీనర్ డి.యల్.మైత్రి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు.

పేదల పెన్నిది చంద్రబాబు



ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేనప్పటికీ సీఎం చంద్రబాబునాయుడే పేదలకు అండగా ఉండగలరని జిల్లా టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అన్నారు. శనివారం పట్టణంలోని వన్‌వే ట్రాఫిక్ డౌన్, నెయ్యిలవీధి, కస్పావీధుల సమీపంలో నిలువెత్తు సీఎం చంద్రబాబునాయుడు కటౌట్‌కు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో పలువురు పింఛన్‌దార్లు పాలాభిషేకం చేశారు. రాత్రింబవళ్లు శ్రమించి ఇక్కడ ఎమ్మెల్యే పీలా గోవింద చంద్రబాబునాయుడు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని సురేంద్ర అన్నారు. ఈ సందర్భంగా పింఛనుదార్లు అనకాపల్లి వరలక్ష్మి మాట్లాడుతూ ఆదర్శవంతమైన కొడుకు చంద్రబాబునాయుడని అన్నారు. ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకై ఆదుకుంటానని ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా వెయ్యి రూపాయల పింఛన్ చేయడమే కాకుండా ఇప్పటి రెండు రూపాయలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పింఛన్‌దారు ఎండపల్లి లక్ష్మీ మాట్లాడుతూ తమలాంటి వృద్ధులకు వెయ్యి యిస్తేనే గొప్పఅని, రెండువేలు ఇవ్వడమంటే తమ పూర్తి భారం చంద్రబాబు మోస్తున్నట్టేనని అన్నారు. మంగవరపు నూకరత్నం మాట్లాడుతూ ఈ వయస్సులో మాలాంటి వారి అవసరాలను తెలుసుకొని పెంచారని, దీని ఎంతో ఆనందదాయకమన్నారు. జామి రాజేశ్వరి మాట్లాడుతూ మళ్లీ చంబ్రాబునాయుడు వస్తే వృద్ధులందరికి పెద్ద దిక్కులా ఉంటుందని ఉన్నారు. పింఛనుదారు తగరం దేవి మాట్లాడుతూ ఎప్పుడు ఏది అవసరమో తీరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పింఛనుదార్లు పాల్గొన్నారు.

కోడిపందాలు, జూదం నిర్వహిస్తే చర్యలు


ఏఎస్పీ ఆరీఫ్‌హాఫిజ్

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: సంక్రాంతిని పురస్కరించుకొని కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హాఫిజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టవ్యతిరేక చర్యలపై నిఘా పెట్టేందుకు ప్రతీ పోలీస్ సర్కిల్‌లో టాస్క్‌పోర్సు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా కోడిపందాలు, జూదం నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సంబంధించి ప్రజలు ఎవరైనా తమ వాట్సాప్ నంబరు(9440796070)కు సమాచారం పంపాలన్నారు. సంక్రాంతి సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు సమాచారం అందజేస్తే వారి ఇళ్లల్లో భద్రత కోసం ఎల్‌హెచ్‌ఎంఎస్ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.

ఏపి ఫైబర్ గ్రిడ్ లోకల్ ఛానల్ ప్రారంభం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నర్సీపట్నం మున్సిపాలిటీలో కొత్తవీధిలోని ఏపి ఫైబర్ గ్రిడ్ లోక్ చానల్‌ను మంత్రి తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఏపి ఫైబర్ గ్రిడ్ వలన ఎంతో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతీ ఇంటా ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు రాజేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



వృద్ధులు, వితంతవులు, వికలాంగుల పించన్లు రెండింతలు చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రకటన పట్ల పలువురు వృద్ధులు ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల గ్రామానికిచెందిన ఓ వృద్ధురాలు చంద్రబాబునాయుడుని తన పెద్ద కొడుకుగా అభివర్ణిస్తూ, చేతులు జోడించి భగవంతుణ్ణి ప్రార్థిస్తున్న దృశ్యం.

–న్యూస్‌లీడర్, అచ్యుతాపురం



6వ విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా రాంబిల్లి మండలం మర్రిపాలెం లాలం కోడూరు, గోవిందపాలెం పంచదార రాంబిల్లి గ్రామంలో వైకె ఎంటర్‌టైన్‌మెంట్స్ వైకె రాజు, 'కళాజాత' కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అన్న క్యాంటీన్లు, ఆదరణ, రైతు రథం, శిశు సంక్షేమం, పరిశుభ్రత తదితర వాటిపై జానపద గేయాలతో పాటలు పాడి వివరించారు. కార్యక్రమంలో రాంబిల్లి ఎమ్మార్వో ఎంపీడీవో, స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

–న్యూస్‌లీడర్, విశాఖపట్నం

పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం


మాట్లాడుతున్న పైలా ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: తెలుగు దేశం ప్రభుత్వంలోనే గ్రామాలు బాగా అభివృద్ధి చెందాయని, ప్రతీ ఒక్కరు తెలుగుదేశంపార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేసి చంద్రబాబునాయుడిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఏపీ జన్మభూమి సమన్వయ, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. శనివారం కింతలి, కింతలి వల్లాపురం, అవురువాడ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. కింతలి వల్లాపురం గ్రామంలో ఇల్లు కాలిపోయిన బాధితుడు బండారు కొండబాబుకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కింతలి పశువుల ఆసుపత్రిలో పశు వైద్యాధికారి సరిగా రావడంలేదని పూర్తి స్థాయిలో పశు వైద్యాధికారిని ఏర్పాటు చేసి రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని రైతు వెంకటరెడ్డి పైలా ప్రసాదరావు తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని అమలయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని పైలా ప్రసాదరావు హామీ ఇచ్చారు. పైలా ప్రసాదరావు ఇంటింటికి తిరగడంతో ప్రజలు తాము పడుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సింహనాయుడు, ఆళ్ల సంతోష్‌కుమార్, దాడి రామలక్ష్మణరావు, దాడి మత్స్యరాజు, దాడి సుబ్బయమ్మ, ఎం.అశోక్ పాల్గొన్నారు.

17 నుంచి మీ సేవ నిర్వాహకుల సమ్మె

రావికమతం, న్యూస్‌లీడర్: ఈ నెల 17 నుంచి మండలంలో మీ సేవ నిర్వాహకులు సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సమ్మె నోటీసును తహశీల్దార్ రమాదేవికి అందించారు. మండలంలో 20 వరకూ మీ సేవ కేంద్రాలున్నాయి. ఆధార్ కార్డు నుంచి రేషన్ కార్డు వరకూ, వివిధ సర్టిఫికేట్లు ప్రస్తుతం మీ సేవ ద్వారానే ప్రజలు పొందుతున్నారు. రూ.2లక్షల పెట్టుబడి పెట్టి రోజంతా కష్టపడినా నెలకు రూ.2వేల సైతం మిగలడం లేదని, కరెంట్, నెట్, అద్దెలకు అప్పులు చేయాల్సి వస్తోందని, ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు చేరవేస్తున్నా తమపై మాత్రంనిర్లక్ష్య దోరణి అవలంబిస్తోందని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేనం రూ.18,500 ఇవ్వాలని, విద్యుత్, ఇంటర్నెట్, సర్టిఫికేట్లు, స్టేషనరీ సామగ్రిని ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని, నిర్వాహకులకు ఉచిత ప్రమాద బీమా, ఆరోగ్య బీమా వర్తింపజేయాలని, ఫిజికల్ అప్లికేషన్లు నేరుగా కాకుండా ఆన్‌లైన్‌లోనే అధికారులకు అందించే విధానాన్ని అమలు చేయాలని ఏళ్ల తరబడి వారు ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వీరు సమ్మెలోకి దిగుతున్నారు. ఈ మేరకు నిర్వాహకులు చక్రి, శ్రీను, ఆనంద్ తదితరులు వినతిపత్రం అందజేసి విలేకర్లకు తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో రక్త నమూనాలు అందిస్తాం


దాడి విద్యా సంస్థల ఛైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడి


ఫ్యాన్లు అందిస్తున్న రత్నాకర్

కశింకోట, న్యూస్‌లీడర్: అత్యవసరమైన సమయంలో ఎవరికైన ఏ సమయంలోనైన దాడి విద్యా సంస్థల నుంచి రక్త నమూనా లు అందిస్తామని దాడి విద్యా సంస్థల ఛైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడించారు. మండలంలోని బయ్యవరం గ్రామంలో దాడి వీరునాయుడు కాలేజీ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. పోటీలలో విజేతలకు రత్నాకర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అలాగే గ్రామంలోగల సన్నీ యూత్ క్లబ్ కు పుస్తకాలు,ర్యాక్‌లు అందజేశారు. అలాగే జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మూడు ఫ్యాన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రత్నాకర్ మాట్లాడు తూ గ్రామంలోగల గ్రంథాలయంలో అందరికీ అవసరమైన న్యూస్‌పేపర్లు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే మాస పత్రికలు వేయించేందుకుగాను ప్రతీ నెల రెండువేల రూపాయలు అందజేస్తామని రత్నాకర్ చెప్పారు. అలాగే నిరు పేద విద్యార్థులకు తమ విద్యా సంస్థల ద్వారా ఉచితంగా విద్యనందిస్తామన్నారు. ఇప్పటికే పలువురుకి ఉచిత విద్యనదింస్తున్నామన్నారు. అలాగే ఒకే ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి పించన్ రావడంలేదని అటువంటి వారికి తమ ట్రస్టుద్వారా ప్రతీనెల 15 వందల నుంచి వెయ్యి రూపాయల వరకు పింఛన్ అందిస్తామ న్నారు. ఇప్పటికే 38 మందికి ట్రస్టు ద్వారా పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతీ ఆరునెలలకు సుమారు 600 పైగా బ్లడ్ యూనిట్లు సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చదువుకొని దేశ, విదేశాల్లో ఉన్నతస్థానాలు అధిరోహించినవారు ఎంతో మంది ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాల్సి అవసరం అందరిపై ఉందన్నారు. ఐదురోజులపాటు క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన గ్రామస్థులకు రత్నాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి.సాయిబునాయుడు, సన్నీ క్లబ్ అధ్యక్షుడు జి.నాగ సత్యనారాయణ, ప్రిన్సిపల్ కె.రమేష్, ఎస్.గోవింద, జి.వెంకటేశ్వరరావు, గూడెపు చలపతి, నాగేశ్వరరావు, ఎస్. గజ్జాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

20 నుంచి శ్రీసౌర పంచాయతన మహాయాగం

అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణ


పోస్టర్‌ను ఆవిష్కరించిన గౌరీ సేవా సంఘం ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: శ్రీగౌరీ సేవా సంఘం వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 20 ఆదివారం నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు శ్రీసౌర పంచాయతన మహాయాగం శ్రీగౌరీ పంచాయతన ఆవరణలో నిర్వహించబడునని గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సన్యాసినాయుడు (ఎస్‌జీఎల్‌టీ), బొడ్డేడ రామ సత్యనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమాలను శతాధిక దేవాలయ ప్రతిష్టాపకులు, రాష్ట్ర అర్చక ఎగ్జామీనర్ బ్రహ్మశ్రీ బంకుపల్లి సత్యనారాయణ సారధ్యంలో బ్రహ్మశ్రీ వేంపరాల చంద్రశేఖర్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అంపోలు గోపాలకృష్ణ శర్మ సహకారంతో సౌర పంచాయతన కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. సకల జనుల ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి, ఆశ్వర్యం, ఆయుష ఆకాంక్షిస్తూ, దేశ, సౌభాగాన్ని సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య ఆహ్వానితులుగా రాష్ట్ర మంత్రులు సీహెచ్ అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివా సరావు, కిడారి శ్రావణ్, ఎంపీ ముత్తం శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మళ్ల సాంబశివరావు, వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణరావు (పెదబాబు)లు విచ్చేస్తారని వీరు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన ఆలయాలకు చెందిన ప్రధాన అర్చకులు 12రోజుల పాటు రోజుకు ఒకరు చొప్పున హాజరు కానున్నారని తెలిపారు. 12రోజుల పాటు జరిగే ఈ మహాసౌర పంచాయతన మహాయాగ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ముక్కోటి దేవతల ఆశ్వీరాదాలను పొందాలని కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రామ సత్యనారాయణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆళ్ల వెంకట సత్యప్రసాద్, దొడ్డి నూక అప్పారావు, శరగడం జగదీష్, మళ్ల సూర్య ప్రకాష్‌రావు, శరగడం నాగబాబు, బొడ్డేడ శంకర్రావు, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్, ఘోషా ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు బుద్ద రమణాజీ తదితరులు పాల్గొన్నారు.




శ్రీకాకుళంలో నూతనంగా ఏర్పాట్లు చేసిన పెట్రోల్ బంక్‌ను లోక్‌సభ సభ్యులు కింజరాపు రామ్మోహననాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుండా లక్ష్మిదేవి, జిల్లా ఎస్పీ త్రివిక్రమ్ వర్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

– న్యూస్‌లీడర్, శ్రీకాకుళం

ఎన్టీఆర్ భరోసా పెంపుపై హర్షం

ఎమ్మెల్యే పంచకర్ల



మునగపాక, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్లు రెట్టింపు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై పింఛనుదార్లలో హర్షాతిరేకాలు వెల్లువిరుస్తున్నాయని ఎలమంచిలి ఎమ్మెల్యే, టీడీపీ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక మెయిన్‌రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెయ్యి రూపాయలు పింఛను రెండువేలకు, 1,500 పింఛను 3,000లకు పెంచడంతో పేదలైన పింఛనదార్లలో ఆనందం వ్యక్తమవు తుందన్నారు. ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సీఎం చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. అదే విధంగా వచ్చే ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పంచకర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముసలినాయుడు, ఆడారి కాశీబాబు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, ఆడారి జానకీ, బీలా స్రవంతి, కొయిలాడ వెంకట్, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

17నుంచి మీసేవ నిర్వాహకుల సమ్మె

విజయనగరం,న్యూస్ లీడర్ : ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకపోవడంతో ఈ నెల 17 నుంచి సమ్మెకు దిగుతున్నామని జిల్లాలోని మీసేవ నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ మేరకు సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనమివ్వాలని, ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని, కేంద్రాల నిర్వహణను ప్రభుత్వమే భరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన నిబంధనలు అమ లు చేయాలని ప్రధాన అంశాలతో సమ్మెకు దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు, నాయకులు జి.రాజేష్, బి.రామకృష్ణ, పైడపునాయుడు, శివాజీ పాల్గొన్నారు.

సెంచూరియన్ వర్సిటీలో మార్పులు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సెంచూరియన్ యూనివర్సిటీ మారిటైం- షిప్ బిల్డింగ్, ఎంఓయు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ మధ్య అండర్స్టాండింగ్ విజ్ఞప్తిపై సంతకం, యూనివర్సిటీ ప్రొఫెసర్ జివిఎస్ఎన్‌రాజు, వైస్‌ఛాన్సలర్, చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ కందార్ మార్పిడి జరుగనున్నాయి. సిఈఎంఎస్ గోపి కృష్ణ సెంచూరియన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి పల్లవి, సీనియర్ అధికారుల సమక్షంలో రామకృష్ణరాజు, డీన్ ప్రొఫెసర్ రమణరావు, డాక్టర్ వంశీ, సీఈఎంఎస్ డాక్టర్ రంగారావు, తదితర అంశాలు చోటుచేసుకోనున్నాయి. జర్మనీ ఆర్థిక సహాయం తో అత్యంత ఆధునికమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్థాపించింది. మెకానికల్, ఈసీఈ, ఈఈఈ, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు సహా వివిధశాఖలు, ఇంజినీరింగ్ శిక్షణ పొందిన ఉద్యోగుల ఉత్పత్తి, డిజైన్ పాఠ్యాంశాలు, ఇంటెన్సివ్ ఇంటర్న్‌షిప్‌లు, ప్రాక్టికల్‌ట్రైనింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవకాశం అందిస్తోంది.ఎంటెక్ కోర్సుల విద్యార్థులు సీఈఎంఎస్ ఒక సంవత్సర సైద్ధాంతిక శిక్షణ, ఆచరణాత్మక శిక్షణ ఇస్తోందన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తున్న మళ్ళ విజయప్రసాద్

మల్కాపురం,న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసి 48వ వార్డు ప్రకాశ్ నగర జీవీఎంసి స్కూల్ లో వైస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ చేతులు మీదగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు ఈ కార్యక్రమంలో 48వ వార్డు వైస్సార్ సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ రాజు (కేబుల్ వాసు) మాజి డిప్యూటీ మేయర్ దాడి సత్యనారయణ 48వ వార్డు మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు వైస్సార్ సీపీ నాయకులు కొల్లి నూకారెడ్డి మధు పాల్గున్నారు అనంతరం 49వ వార్డు వైస్సార్ సీపీ నాయకులు కడవల అప్పలస్వామి సంతాపసభలో పాల్గొన్నారు



జీవీఎంసీ 66వ వార్డు కొత్తపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న టీడీపీ కార్యదర్శి దాడి వెంకటరమేష్. చిత్రంలో బి విజయ్‌కుమార్, ఎస్.రవి, హెచ్.ఎ.రాజేశ్వరరావు పాల్గొన్నారు.
– న్యూస్‌లీడర్, విశాఖపట్నం

పేదల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

పాచిపెంట, న్యూస్ లీడర్ : పేదల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని సాలూరు నియోజకవర్గభాద్యులు ఆర్.పి.భంజ్‌దేవ్ అన్నారు. ఆరవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం ముగింపు సభలో పాచిపెంటమండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తల్లిగర్భంనుండి వ్యక్తి పెరిగి పెద్దయ్యి ముసలయ్యేవరకూ వివిధరంగాల్లో 107 సంక్షేమపథకాలు అమలుచేస్తున్న దేశంలో మొట్టమొదటి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడని పేర్కొన్నారు. ఎన్టీఆర్ బడుగుబలహీన వర్గాల కోసం తన సొంత డబ్బుతో పార్టీని స్థాపించారని గుర్తుచేసారు. రాష్ట్రం విడిపోయిననాడు మన రాష్ట్రానికి 16వేలకోట్లు అప్పుఉండేదని, అత్యంతదయనీయ పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని నేడు అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు

బొబ్బిలి,న్యూస్ లీడర్ : పట్టణంలోని వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ప్రసాదం కుడారై పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఆలయంలో దీపాలంకరణ కూడా చేపట్టారు. పూలతో స్వామి పాదుకలు, కలశాలను తీర్చిదిద్దారు. వీటిని భక్తులు ఆసక్తిగా తిలకించారు.

పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం

పాచిపెంట,న్యూస్ లీడర్ : పాచిపెంట మండలంలోని పాంచాలి గ్రామ పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహిస్తూ హెరిటేజ్ సంస్థ దుప్పట్లను పంపిణీ చేసారు. శుక్రవారం గ్రామంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 54మందికి దుప్పట్లను అందజేసారు. ఈ సందర్భంగా హెరిటేజ్ ప్రాంతీయ ప్రబంధకుడుఇమామ్ భాషా మాట్లాడుతూ రూ.10 నామమాత్రమైనరుసుం చెల్లింపుతో హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి ద్వారా జీవితకాల సభ్యత్వం పొందవచ్చన్నారు. సభ్యత్వరుసుం చెల్లించిన రైతులకు సహజ మరణానికి 25వేలరూపాయలు, ప్రమాద భీమాకింద రూ.2లక్షలు చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి బ్రాంచి మేనేజర్ మరిన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న భరోసా

సాలూరు,న్యూస్ లీడర్ : రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఇప్పటివరకు ఇస్తున్న పింఛను మొత్తం పెంచేలా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్సీ సంధ్యారాణి, సాలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ ఆర్.బి.భంజ్‌దేవ్‌లు అన్నారు. సాలూరు పట్టణంలో 260మందికి కొత్తగా ఫించన్లు మంజూరయ్యాయి. ఈ మేరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను డబ్బివీధిలో గల పాఠ శాలలో పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి పేదవృద్ధులకు ఫించను రెట్టింపు చేసి మరింత భరోసా కల్పించబోతున్నారని భంజ్‌దేవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధ్యక్షురాలు విజయకుమారి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

బొబ్బిలి,న్యూస్‌లీడర్ : హెచ్ఐవీ,ఎయిడ్స్ రోగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జేసీ రాజు అన్నారు. స్థానిక ఎన్‌జిఓ హోంలో కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ రోగులకు నిత్యావసరాలు, ఇతర వస్తువులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యాధి నియంత్రణకు కృషి చేస్తుందన్నారు. నెలరోజులకు స రిపడా నిత్యావసరాలను వీరికి అందించారు.

జనం లేని జన్మభూమి

- నిరసనలు.. నిలదీత..
- నాయకుల మధ్య సమన్వయ లోపం



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు (ఫైల్‌ఫోటో)

విజయనగరం, న్యూస్‌లీడర్: సమస్యలపై నిలదీత...ఎక్కడికక్కడ నిరసన...భవిష్యత్ ఇంతేనా అనిపించేలా జనం హాజరు వెరసి జన్మభూమి సమావేశాలు. విజయనగరం జిల్లాలో వారంరోజులుగా సాగుతున్న జన్మభూమి సభల్లో కనిపించిన పరిస్థితి ఇది. అంతే కాదు ఈ జన్మభూమి కార్యక్రమం పుణ్యమా అని తెలుగుతమ్ముళ్ళకు తమ రాజకీయ భవిష్యత్ ఏంటో తేలిపోయింది. జన్మభూమికి స్పందన కరువైంది. కార్యక్రమాలకు జనం పలుచ బడ్డారు. ఇందుకు నాయకుల మధ్య సమన్వయలోపం ప్రధాన కారణమైతే అధికార పక్షంపై సాయంగా ఉండే వ్యతిరేకత మిగిలిన కారణంగా చెప్పవచ్చు.

సమస్యలపై నిలదీత

జిల్లా వ్యాప్తంగా జరిగిన జన్మభూమి గ్రామసభలు ఆశించిన ఫలితాల నివ్వలేదు. వాస్తవానికి అనుకున్నదొక్కటి, అయినదొక్కటి అన్నచందంగా తయారైంది తెలుగుదేశం పరిస్థితి. ప్రతీ ఏడాది నిర్వహించే జన్మభూమి గ్రామసభలు ఒక ఎత్తయితే ఈ ఏడాది నిర్వహించిన జన్మభూమి సభలు మరో ఎత్తు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి ఈ జన్మభూమి సభలే చివరివి. రానున్నది ఎన్నికల సీజన్. ఇదే అవకాశంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్ళి, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలతో మమేకం కావడానికి జన్మభూమి సభలను వేదికగా చేసుకోవాలని భావించారు. కానీ ఇందుకు భిన్నమైన వాతావరణం అక్కడ కనిపించింది. ప్రజలంటూ వస్తే కదా వారితో మమేకం కావడానికి. వచ్చిన కొద్దిమంది జనం కూడా అధికారపక్ష ప్రజా ప్రతినిధులను, పార్టీ నాయకులను నిలదీయడంతో తెలుగుతమ్ముళ్లకు కళ్లు బయర్లు కమ్మాయి.జిల్లా కేంద్రంలో సాక్షాత్తు విజయనగరం పురపాలకసంఘం చైర్మన్ ప్రసాదుల రామకృష్ణను ఆయన సొంత వార్డులోనే ప్రజలు నిలదీసారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. విజయనగరం పట్టణాన్ని తెలుగుదేశం పార్టీ పాలకవర్గం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పట్టణం ప్రజలు పూర్తిస్థాయిలో ఆధిక్యం ఇచ్చినప్పటికీ మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ గానీ, ఎమ్మెల్యే మీసాలగీత కానీ ప్రజా సమస్యలపై దృష్టి సారించలేదు. ఈ కారణంగానే విజయనగరం పట్టణంలో తాగునీటి, పారిశుధ్య సమస్యలు నిత్యకృత్యమయ్యాయి. అంతెందుకు ప్రస్తుతం శీతాకాలంలో కూడా క్రమంగా మంచినీళ్లందించలేని దుస్థితి నెలకొంది. దీనిపైనే ప్రజలు ప్రసాదుల రామకృష్ణను నిలదీసారు. అయనకు నోటివెంట మాటరాలేదు.దాదాపు ఇదే పరిస్థితి జిల్లా అంతటా నెలకొంది.గత జన్మభూమిలో తీసుకున్న ఫిర్యాదులకు ఇంతవరకూ దిక్కులేదు. ఆ విషయాన్ని అధికారులెప్పుడో మరచిపోయారు. కార్యాలయాల చుట్టూ తిరిగి ఇచ్చిన ధరఖాస్తులపై ప్రజలు ప్రశ్నిస్తే అధికారులనుంచి చీత్కారాలే ఎదురయ్యాయి. అందుకనే ఈ సారి జన్మభూమిలో జనం హాజ రు అంతంత మాత్రంగానే కనిపించింది. మీరేం చేసారంటూ నిరసనల వెల్లువెత్తటంతో ప్రజా ప్రతినిధులు సైతం తాము చెప్పాలనుకున్న విషయాలను మరచిపోయారు.

అనుకున్నదొకటి...

వాస్తవానికి తెలుగుదేశం పార్టీ అధినేతతో సహా నాయకులందరూ అనుకున్నదొక్కటయితే జన్మభూమి కార్యక్రమాల్లో జరిగింది మరొకటి. జన్మభూమి గ్రామసభలు వేదికగా ప్రజల్లో మమేకం కావాలని, తమ పథకాలను ఊదరగొట్టి జనాన్ని తమవైపుకు తిప్పుకోవాలని నాయకులు భావించారు. కానీ జనం హాజరుకాకపోవటం, హాజరైన జనం నిరసన తెలపడంతో ఇదేమీ జరగలేదు.నిజానికి ఒక రాజకీయపార్టీకి ఇలాంటి కార్యక్రమం ఎంతో మైలేజి నివ్వాలి. ఒక వేదికగా పార్టీ కార్యక్రమాలను వివరించుకోగలగాలి. మొత్తం మీద కార్యక్రమాన్ని మమ అనిపించారు.

సమన్వయలోపం..

విజయనగరం జిల్లాలో జన్మభూమి గ్రామసభలు వెలవెలబోవడానికి ప్రధానకారణం నాయకుల మధ్య సమన్వయం లేకపోవడమే. అధికారంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులమధ్య ఆశించిన విధంగా సత్సంబంధాలు లేవు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితిని ఒక్కసారి పరిశీలిస్తే ఎవ్వరికివారే యమునాతీరే అన్నచందంగా నాయకులున్నారు. ఆపార్టీకి పెద్దదిక్కైన అశోక్ గజపతిరాజు తన బంగ్లాకు, కోటరీకే పరిమితమ య్యారు. ఆయన ఏనాడో ఇతర నాయకులను కలవటం గానీ, వచ్చిన వారితో మాట్లాడటం కానీ జరగలేదు. ఎవ్వరైనా అశోక్‌బంగ్లాకు వస్తే ఆ చెట్టుకింద కూర్చొని టీ తాగలేని దుస్థితి వారిది. ముందస్తుగా ఒక కార్యాచరణ రూపొం దించుకుని పై స్థాయినుంచి కిందిస్థాయివరకు నాయకులందరినీ సమీక రించి, సమావేశపరచి జన్మభూమిని ఒక వేదికగా చేసుకునే సంస్థాగతంగా బలోపేతం కావాలన్న ఆలోచన కానీ, ప్రజలతో మమేకం కావాలన్న దూరదృష్టి కానీ ఏ ఒక్క నాయకుడిలో కనిపించలేదు. దీని ప్రభావంతోనే జన్మభూమి గ్రామసభలు అధికారులు, తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులకే పరిమితమైంది. జన్మభూమి గ్రామసభలు వెలవెలబోతూ పార్టీ భవిష్యత్‌ను చెప్పకనే చెప్పినట్లైంది. నేతల్లో అలజడి మొదలైంది. ఇప్పటికే జన్మభూమి గ్రామసభల నిర్వహణపై విపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శనాస్త్రాలు సంధించడానికి సిద్దంగా ఉన్నారు. వారు తమ వాగ్దాటికి పదును పెడుతున్నారు. దీనిని తెలుగుతమ్ముళ్లు ఎలా ఎదురుకుంటారో వేచి చూడాలి.

ఎన్ఏడీ జంక్షన్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎన్ఏడీ,న్యూస్ లీడర్ర్ :భారతీయ జనతా పార్టీ యువా మోర్చా ఆధ్వర్యములో శనివారం ఎన్ఏ డీ జంక్షన్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ మేరకు స్వామి వివేకానంద చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కాళ్ళ అశోక కుమార్ మాట్లాడుతూ భారతీయ మణిహారం స్వామి వివేకానంద ఆశయాలకు అనుకూలంగా నాటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు .వేదాంత యోగ శాస్త్రంలో నాటి యువతకు అప్పటి యువతకు ఆధ్యాతిక పరమైన ప్రవచనాలు చెప్పగలిగే ఏకైక వ్యక్తి వివేకానందుని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు .ఈ కార్యక్రములో42వ వార్డు బీజేపీ అధ్యక్షుడు దాడి పురుశోత్తం రమేష్ , 67వ వార్డు బీజేపీ అధ్యక్షుడు వలి రెడ్డి శ్రీనివాస రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంతోష్ కుమార్ సింగ్, ఎఫ్ సీఐ సభ్యుడు కొణతాల శ్రీనివాసరావు , దొడ్డి కృష్ణమూర్తి, నగర బీజేపీ ఉపాధ్యక్షుడు కిలపర్తి సత్యానారాయణ బీజేపీ జాతీయ నాయకుడు సురేంద్ర మోహన్ ,కిరణ్ కుమార్ , స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

31వ వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీ



బహుమతులు అందజేస్తున్న గోపాల్ రెడ్డి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సంక్రాంతి సంబరాల సందర్భంగా 31, 33వ వార్డులో మహిళలకు వార్డు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.గోపాల్ రెడ్డి విజేతలకు బహుమతులు అందజేసారు. ప్రథమ విజేత సదరం పార్వతికి రూ. 1016, ద్వితీయ విజేత బి.భానుమతికి రూ. 516, తృతీయ విజేత బి.ప్రమీలకి రూ. 216 బహుమతిగా అందజేయడంతో పాటు 25 మందికి ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు రవణమ్మ, బి.బం గారమ్మ, నాగల రవణమ్మ, పి.సింహాచలం, కె.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

జగన్‌కి పొరపాటున అధికారం ఇస్తే అధోగతే : కలిశెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న అప్పలనాయుడు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : భారీ అవినీతికి పాల్పడిన జగన్ అధికార దాహం ఏంటో ప్రజలకు అర్థం అయ్యిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. గతంలో వైఎస్ ఉన్న రోజుల్లో తమ నివాస స్థలాన్ని రెగ్యులరైజ్ చెయ్యాలని పిటీషన్ పెట్టుకున్న సంగతి మరచిపోయారా అని అడిగారు. మరి ఇంత తక్కువ కాలంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పండి అని కలిశెట్టి నిలదీశారు. దేశంలోనే అత్యంత నేరస్థుడిగా పేరుపొంది 16 నెలల పాటు జైలు జీవితం గడిపిన వ్యక్తి రాజకీయాల్లో కొనసాగే అర్హత ఉందా అని జగన్ ప్రశ్నించారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తు న్నారని సరైన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని న్నారు. కలిశెట్టి జోశ్యం చెప్పారు.

జన్మభూమిలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీస్తున్న బాధితులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఇటీవల సంభవించిన తిత్లీ తుఫాను దాటికి వాటిల్లిన నష్టంకు సంబంధించి పరిహారం చెల్లింపులో పూర్తిగా ఏవిధంగా నష్టం జరగని వారికి నష్టపరిహారమా అని మండలంలోగల హరిశ్చంద్రపురం పంచాయతీకి చెందిన బాధితులు అధికారులను ప్రశ్నించారు. తహ శీల్దార్ వాన శివబ్రహ్మానందం ఆధ్వర్యం లో జరిగిన జన్మభూమి గ్రామ సభలో తిత్లీ బాధితులు అధికారులపై ధ్వజమెత్తారు. ఆ గ్రామానికి చెందిన ఉప్పాడ గిరితో పాటు బాధితులంతా నిరసన వ్యక్తం చేశారు. వాస్తవంగా కూలిన పశువుల శాలలు, పూరిల్లు, పంట నష్టం తదితర అంశాలకు సంబందించి నష్టపోయిన వారికి విస్మరించి ఏ నష్టం జరగని వారికి పరిహారం చెల్లించారని ఆరోపించారు. ఒక దశలో బాదితులకు , తెలుగుదేశం కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీనిపై వ్యవసాయశాఖాధికారి ఎన్. శ్రీనివాస రావు, తహశీల్దార్ శివబ్రహ్మానందం జోక్యం చేసుకొని ఆన్‌లైన్ లో నమోదు ఆయిన బాదితుల పేర్లు, పరిహారం బ్యాంకు ఖాతాల్లో జమకాని బాదితుల వివరాలు చదివి వినిపించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, వాటితో పాటు చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు పసుపు- కుంకుమ క్రింద మంజూరైన మొత్తాన్ని సంబందించిన చెక్కులను సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూ హిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎన్. శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జీఈ ఎన్. కనకేశ్వరరావు, ఐసీడీఎస్ పీఓ అనురాధ, సర్పంచ్ తులసీబాయ్, సీఎస్‌డీటీ బైరీ. రాజు, పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :రాంనగర్ శ్రీచైతన్య స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్రా జోన్ ఎజిఎం ఎంవి సురేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, సంక్రాంతి పండుగ విశిష్ఠతను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత వుందన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవర ణలో గ్రామసీమ సెట్లతో తీర్చిదిద్దారు. బొమ్మలకొలువు, రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక సంప్రదాయ నృత్యాలు అలరించాయి. విచిత్రవేష ధారణలో విద్యార్థులు వేసిన హరిదాసు, రైతు వేషాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి భానుగణేష్ కుమార్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'డాక్టరేట్ పట్టాలు మంత్రి ఇవ్వడం సమంజసం కాదు'



సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ యూనివర్శిటీల యాక్ట్ ప్రకారం స్నాతకోత్సవంలో డాక్టరేట్ డిగ్రీలు, గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలు గవర్నర్ లేని యెడల గవర్నర్ అనుమతితో వైస్‌ఛాన్సలర్ డాక్టరేట్ డిగ్రీలు ప్రధానం చేయాలి. అలా కాకుండా దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా మంత్రి గంటా డాక్టరేట్‌లు పంపిణీచేయటం సమంజసం కాదని వైఎస్ఆర్ ఎస్‌యూ యూనియన్ నాయకులు ఆరోపించారు. స్నాతకోత్సవాన్ని అవమానపరిచిన వీసీ, మంత్రి గంటాని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏయూను వ్యాపార కేంద్రంగా మార్చి, బజారుకీడ్చిన ఘనత మంత్రి గంటాదేనన్నారు.. చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి ఉంటే వీసీని, గంటాని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు అరకు పార్లమెంట్ అధ్యక్షులు టి.సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, కోటి రవికుమార్, ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు: సుధీర్‌పాల్, త్రిలోక్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సెట్విస్ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఏపీ ప్రభుత్వం, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శనివారం నుంచి నాలుగు రోజుల పాటు యువజనోత్సవాలు నిర్వహిస్తామని సెట్విస్ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి డాక్టర్‌ఎ సిరి తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా యువతకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, క్విజ్, రూరల్ స్పోర్ట్స్ కబడ్డి, వాలీబాల్, ఖోఖో, రంగవల్లులు, టగ్ ఆఫ్ వార్, గాలిపటాల ఎగురవేత, ఫ్యాన్సీ డ్రస్ తదితర అంశాల్లో పోటీలను నడింపల్లి సత్యనారాయణరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శొంఠ్యాంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ మనీషా త్రిపాఠీ ముఖ్య అతిధిగా విచ్చేసారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రభుత్వ మహిళా కళాశాల నుంచి వివేక శోభాయాత్రను ఆర్కెబీచ్, రామకృష్ణమిషన్ వరకు సాగుతుందన్నారు. స్వామి ఆత్మావిధానంద సందేశంలో యాత్ర కొనసాగుతుంది. ఈ యాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు 18వతేదీన జరిగే ముగింపు ఉత్సవంలో సర్టిఫికెట్లు, మెమెంటోలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై వంశీధర్, హెడ్‌ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఎన్ గిరిధర్, సెట్విస్ సీనియర్ సహాయకులు బిఎస్ ప్రకాశరావు, యువత పాల్గొన్నారు.


కేంద్ర విద్యాలయాలుగా ఏకలవ్య పాఠశాలలు

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేస్తున్న ఏకలవ్య పాఠశాలలను నవోదయ విద్యాలయాల తరహాలో గిరిజన వ్యవాహారాల మంత్రిత్వశాఖ, మానవవనరుల అభివృద్ధి శాఖ సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈమేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో ఏకలవ్య పాఠశాలల దశ, దిశ మారే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిగా కిశోర్‌చంద్రదేవ్ పనిచేసిన కాలంలో రాష్ట్రంలో ఏకలవ్య పాఠశాలలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా జిల్లాలో కురుపాం, గురివినాయు డుపేట, అసనభద్ర కేంద్రాలుగా మూడు పాఠశాలలు మంజూరయ్యాయి. వీటిని ఏర్పాటు చేయడానికి నిధులను కేంద్రం విడుదల చేసినప్పటికీ గత ఏడాది వరకు వీటిని ఎవరూ పట్టించుకోలేదు. నిధులు మంజూరుచేసి దశాబ్దం గడిచిపోతున్న నేపథ్యంలో పాఠశాలలు నడిపించకుంటే.. నిధులు వెనక్కి పంపించాలని ఆదేశాలు వెలువడిన నేపథ్యంలో తక్షణమే ప్రారంభించారు. అందుబాటులో ఉన్న భవనాలను ఈవినియోగించుకొని, ఒప్పంద ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించి పాఠశాలలు నడిపిస్తున్నారు.నిర్వహణ బాధ్యత కేంద్రానికిజాతీయ స్థాయిలో ఏకలవ్య పాఠశాలలు ఒకే ఛత్రఛాయలో నడిపించాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలను కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అప్పగించనున్నారు. ఇప్పటికే బాలారిష్టాలు ఎదుర్కొంటున్న ఈపాఠశాలలకు ఇక మంచిరోజులు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా భవనాలను నిర్మించేందుకు పాఠశాలకు రూ.12కోట్లు వంతున మంజూరయ్యాయి. రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో వీటిని నిర్మించారు. కానీ విశాఖ సర్కిల్ పరిధిలో ఉన్న పార్వతీపురం, పాడేరు, సీతంపేట, రంపచోడవరం ఐటీడీఏల్లో మంజూరైన పాఠశాలలకు భవన నిర్మాణం పనులు అప్పగించే విషయంలో వివాదం తలెత్తింది. ప్రస్తుతం అంశం న్యాయస్థానం పరిశీలనలో ఉంది. ఈ చిక్కుముడి వీడేంత వరకు నిర్మాణాలు ప్రారంభం కాని పరిస్థితి నెలకొంది. కేంద్ర పరిధిలోకి వెళ్లిన నేపథ్యంలో కొంత వరకు సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నారు. ఉత్తమ విద్యను అందించేందుకు రూపొందించిన ఈపాఠశాలలు గిరిజనులకు మంచి విద్యాప్రమాణాలను అందించేందుకు దోహదపడతాయనే ఆశ నెలకొంది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 13-1-2019

సొంతూళ్లకు పయనమైన ప్రజలు..

విజయవాడ హైవేపై భారీ ట్రాఫిక్



విజయవాడ, తెలంగాణలో పాఠశాలలకు సంక్రాంతి సెలవులు మొదలుకావడంతో.. పిల్లలతో కలిసి పండగ జరుపుకునేందుకు సొంతూళ్లకు వెళ్లే వారి వాహనాలతో విజయవాడ హైవేపై రద్దీ పెరిగింది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులుతీరాయి. దీంతో దాదాపు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. తాకిడిని తట్టుకునేందుకు టోల్‌ప్లాజా అధికారులు అదనపు కౌంటర్లను కూడా ఏర్పాటుచేసినప్పటికీ.. ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడంలేదు. ప్రయాణికులు గంటలకొద్దీ ట్రాఫిక్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో రెండురోజుల్లో పండగ మొదలుకానుండటంతో మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. రెండురోజుల నుంచి ప్రారంభమైన సంక్రాంతి హడావుడి వారాంతంలో మరింత పెరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడవైపు వెళ్లే వాహనాలతో రహదారులు కిక్కిరిసి పోయాయి. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని పొగమంచు కమ్మేసింది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పొగమంచు కమ్ముకుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరస సెలవులు రావడంతో సొంతూళ్లకు పయనమైన ప్రయాణికుల వాహనాలు దట్టంగా కమ్ముకున్న మంచు కారణంగా నెమ్మదిగా కదులుతున్నాయి.

మమత మెగా ర్యాలీకి చంద్రబాబు హాజరు!

కోల్‌కతా : బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ మెగా ర్యాలీ తలపెట్టారు. కోల్‌కతా జనవరి 19న నిర్వహించనున్న ఈ సమావేశాన్ని ప్రతి ష్ఠాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సహా పలు పార్టీల అధ్యక్షులు, ముఖ్యమంత్రులు ఈ ర్యాలీలో పాల్గొననున్నారు.



ఎన్డీయే వ్యతిరేక పక్షాలను ఏకంచేసే దిశగా ఈ ర్యాలీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కూడా కీలక పాత్ర పోషించనున్నారు. మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవెగౌడ, కర్ణాటక సీఎం కుమారస్వామి, తమిళ నాడు ప్రతిపక్ష నేత, డీఎంకే అధినేత స్టాలిన్ తదితరులు ఈ ర్యాలీకి హాజరు కానున్నారు. వీరితో పాటు ఫరూక్ అబ్దుల్లా, తేజస్వీ యాదవ్, శరద్ పవార్, బాబూలాల్ మరాండీ తదితరులకు సీఎం మమతా ఆహ్వానాలు పంపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశాలు కనిపించడంలేదు. మమతా బెనర్జీ నుంచి కేసీఆర్‌కు కూడా ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. అయితే.. బీజేపీ, కాంగ్రెస్ లేని మూడో ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నాలు సాగిస్తున్న కేసీఆర్.. రాహుల్ గాంధీ హాజరవుతున్న ఈ సమావేశంలో పాల్గొనడానికి ఆసక్తి కనబరచడంలేదు. కేసీఆర్‌తో పాటు బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశాలు కన్పించడంలేదు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వ్యతిరేకిస్తూ బీఎస్పీ, ఎస్పీ పార్టీలు ఇప్పటికే యూపీలో పొత్తు కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోల్‌కతా ర్యాలీకి మాయావతి హాజరుకావడంలేదు. కానీ, ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్ మాత్రం పాల్గొనే అవకాశాలు కన్పిస్తున్నాయి. కేసీఆర్ ప్రతిపాదించిన ఫెడరల్ ఫ్రంట్‌కు అఖిలేశ్ ఇప్పటికే మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.

విడిపోనున్న బెజోస్, మెకెంజీ..

అమెజాన్ పరిస్థితేంటి?

(ప్రత్యేక ప్రతినిధి)

జెఫ్ బెజోస్, మెకెంజీ విడాకుల వ్యవహారం అమెజాన్ భవితవ్యంపై సందేహాలను రేకెత్తిస్తోంది. విడాకులపై ఇద్దరి స్పందన ఎలా ఉండబోతోంది? సంపదను భార్యాభర్తలిద్దరూ ఎలా పంచు కుంటారు? కంపెనీలో బెజోస్ భార్య మెకెంజీకి ఆయనతో సమాన వాటా లభిస్తుందా? ఒకవేళ లభిస్తే... అమెజాన్ నిర్వహణపై ఆ ప్రభావాలు ఎలా ఉండొచ్చు? అన్న అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. అమెజాన్ వ్యవస్థాపకుడు బెజోస్‌కు కంపెనీలో 16 శాతం వాటాలున్నాయి. దీని ప్రకారం ఆయన సంపద విలువ 136 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చు. విడాకుల సెటిల్మెంట్ కింద భార్యకు సగం సంపద ఇచ్చిన పక్షంలో బెజోస్‌కి అమెజాన్‌లో 8 శాతం వాటా మిగులుతుంది. అయినా కూడా కంపెనీలో ఈయనదే అధిక వాటా కానుంది.

జెఫ్ బెజోస్, మెకెంజీ విడాకుల విషయంలో ఎలా స్పందిస్తారనేది ఆసక్తిగా మారింది. సామరస్యంగానే ఉంటే.. జెఫ్ బెజోస్, మెకెంజీలు తమ షేర్లను ఉమ్మడిగా ఏదైనా ట్రస్ట్‌లో ఉంచడం ద్వారా కంపెనీపై నియంత్రణాధికారాలు కోల్పోకుండా జాగ్రత్తపడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మెకెంజీ తన ఓటింగ్ హక్కులను జెఫ్‌కి బదలాయించవచ్చని.. అయితే, ప్రస్తుతం ఆయన మైనారిటీ షేర్‌హోల్డర్ కనక దీనివల్ల పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చని వారు చెబుతున్నారు. వాటాలుపరమైన ఓటింగ్ హక్కులతో కాకుండా కంపెనీ వ్యవస్థాపకుడి హోదా కారణంగానే జెఫ్.. అమెజాన్‌ను నడిపించ గలుగుతున్నారనేది విశ్లేషకుల అభిప్రాయం. ఒకవేళ కంపెనీని కాపాడు కోవాలంటే.. సంస్థ నిర్వహణపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా దా.. మరేదైనా రూపంలో మెకెంజీకి వాటాలు ఇచ్చే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. విడాకులు ఒప్పందంలో వారి అభిప్రాయాలు పొసగకపోతే.. అప్పుడు కంపెనీపై నీలినీడలు కమ్ముకుంటాయి. జెఫ్ విడాకుల వ్యవహారం వివాదాస్పదమైన పక్షంలో ఇటు స్టాక్ మార్కెట్ పరంగానూ అటు పబ్లిక్ రిలేషన్స్ పరంగానూ అమెజాన్ కంపెనీ భవితపై కచ్చితంగా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందనే మరో వాదన కూడా వినవస్తోంది. మెకెంజీ తన వాటాను ఇతరులకు విక్రయిస్తుందా? లేదంటే తన వద్దే ఉంచుకుంటుందా? అనే విషయం ఇప్పుడే చెప్పలేం. ఒక వేళ ఇతర పోటీ సంస్థలు ఇదే అదనుగా భావించి ఆమె వద్ద వాటాను కొనుగోలు చేస్తే సమీకరణాలు పూర్తిగా మారిపోవచ్చు. ఇప్పటికే తక్కువ వాటా ఉన్న కారణంగా భవిష్యత్‌లో బెజోస్ చేతి నుంచి కంపెనీ జారిపోవచ్చు కూడా. బెజోస్ తర్వాత అధిక వాటా ఉన్న వాన్‌గార్డ్ కూడా పావులు కదిపినా ఆశ్చర్యం లేదు. అపుడు కంపెనీలో ఆధిపత్యంపై పోరు తప్పదు. అదే జరిగితే వేలకొద్దీ ఉద్యోగాలు, మదుపర్ల పరిస్థితిని ఊహించలేం. ఈ పరిణామాల మధ్య అమెజాన్ భవితవ్యం ఎటు వెళుతుందన్న అప్పుడే చెప్పలేమని మార్కెట్ నిపుణులు అంటున్నారు. జెఫ్ బెజోస్, మెకెంజీ 1992లో కలుసుకున్నారు. అప్పటికి అమెజాన్‌ను ఏర్పాటు కాలేదు. తర్వాత ఏడాదికే అంటే 1993లో పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాతి ఏడాదే సియాటెల్‌లోని బెజోస్.. అమెజాన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అమెజాన్ అంచెలంచెలుగా పెరుగుతూ వచ్చింది. కానీ బుధవారం అంటే దాదాపు పాతికేళ్ల తర్వాత తాము విడిపోతున్నట్లుగా ప్రకటించారు. దాదాపు పాతికేళ్ల దాంపత్య బంధానికి ఫుల్‌స్టాప్ పెడుతూ జెఫ్ బెజోస్, మెకెంజీ విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. లారెన్ సాంచెజ్ అనే మాజీ న్యూస్ యాంకర్‌కి, బెజోస్‌కి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడటం ఇందుకు కారణం. విడాకులతో మెకెంజీకి.. జెఫ్ బెజోస్ ఆస్తిలో సగం వాటాలు దక్కే అవకాశం ఉంది. దీని విలువ భారత కరెన్సీలో రూ. 4.5 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. దీంతో ఈ విడాకుల డీల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైనదిగా ఉండనుంది. విడాకులతో మెకెంజీ ప్రపంచంలోనే అత్యంత సంపన్నురాలిగా మారతారు. అదే సమయంలో ప్రస్తుతం నంబర్ వన్ స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ సంపద సగానికి తగ్గిపోవడంతో మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్ తర్వాత రెండో స్థానానికి పరిమితం కావొచ్చు.

రేషన్ డీలర్లకు ప్రభుత్వం సంక్రాంతి కానుక

గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ డీలర్లకు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించింది. సరుకుల పంపిణీ కమిషన్ 75 పైసల నుంచి రూపాయికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కమిషన్ ద్వారా 29 వేల మంది రేషన్ డీలర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గతేడాది చంద్రన్న కానుకల కమీషన్ రూ.5 నుంచి రూ.10కి పెంచామని గుర్తుచేశారు. కార్డుదారులకు కిలో బియ్యం రూపాయికే ఇస్తున్నామన్నారు. ఆ రూపాయి డీలర్ల కమీషన్‌కు సరిపోతుందని తెలిపారు. 80శాతం సంతృప్తి దాటిన డీలర్లకు ప్రతి నెలా రూ.2 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రకటించారు.



చెన్నై ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత



తమిళనాడు: చెన్నై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. రూ. 8 కోట్ల విలువైన 24 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దక్షిణకొరియాకు చెందిన ఇద్దరిని అధికారులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

క్షీణిస్తున్న శివకుమార స్వామీజీ ఆరోగ్యం



బెంగళూరు: వయోభారంతోపాటు ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సిద్ధగంగ మఠాధిపతి డా.శివ కుమారస్వామిజీకి శక్తి క్షీణిస్తోందని తద్వారా ఆరోగ్య సమస్యలు కొనసాగుతున్నాయని బిజిఎస్ ఆసుపత్రి డైరెక్టర్ డా.మంజునాథ్ వెల్లడించారు. తుమకూరు సిద్ధగంగ మెడికల్ కళాశాల ఐసీయూ విభాగంలో స్వామిజీ చికిత్సలు అందిస్తున్నారు. ప్రస్తుతం స్వామిజీ వ్యక్తిగత వైద్యులు పరమేశ్వర్ బీజీఎస్ ఆసుపత్రి వైద్యనిపుణుడు డాక్టర్ రవీంద్ర బృందాలు చెన్నైలోని రేలా ఆసుపత్రి నిపుణుల సలహాలతో వైద్య సేవలు కొనసాగిస్తోంది. డా.రవీంద్ర సూచన మేరకు శుక్రవారం జయదేవ డైరెక్టర్ మంజునాథ్ ఆసుపత్రికి చేరుకుని స్వామిజీ వైద్య సేవలను పర్యవేక్షించారు. స్వామిజీకి వయసు పైబడిన కారణంతో శరీరంలో ప్రొటీన్లు, రక్తకణాల ఉత్పత్తి కావడం లేదని అల్బుమిన్ ప్రొటీన్ కొరతతో స్వామిజీకి శ్వాసకోశంలో నీరు చేరుతోందన్నారు. స్వామీజీ సొంతంగా శ్వాస తీసుకోవడంలో సమస్య తలెత్తుతోందన్నారు. గురువారం 600 ఎంఎల్ నీటిని తొలగించారన్నారు. ఇప్పటికే 6సార్లు ఎండోస్కోపి జరిపినందున మరోసారి అటువంటి చికిత్సలు సాధ్యం కాదన్నారు. స్వామిజీ కోలుకుంటారనే విశ్వాసం వ్యక్తం చేశారు. స్వామిజీ శక్తి ఉందని 111 ఏళ్ల దాకా ఆరోగ్యంగా జీవించారన్నారు.

ప్రెసిడెంట్ పదవికి ఇవాంకా ట్రంప్ !

వాషింగ్టన్: ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జిమ్ యాంగ్ కిమ్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రెండవ సారి అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న ఆయనకు ఇంకా మూడేళ్ల సర్వీస్ ఉంది. కానీ వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ హోదా నుంచి తప్పుకోనున్నట్లు ఆయన సోమవారం చెప్పారు. దీంతో ఆ అధ్యక్ష రేసు కోసం కొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యూఎన్ అంబాసిడర్ నిక్కీ హేలీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్ కూడా అమెరికా అభ్యర్థులుగా వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరి పేర్లతో పాటు మరికొంత మంది పేర్లకు ప్రతిపాదనలు వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మహిళ వ్యాపారవేత్తల సాధికారత కోసం 2017లో ఇవాంకా ట్రంప్ భారీగా నిధులు సేకరించారు. సుమారు వంద కోట్ల డాలర్ల నిధులను ఆమె సేకరించి అందర్నీ ఆకట్టు కున్నారు. దీంతో ఇవాంకా కూడా వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ నామినేషన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. వరల్డ్ బ్యాంక్‌లో ఎక్కువ శాతం షేర్లు అమెరికావే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటు అయిన ఆ బ్యాంకు అమెరికా ప్రతి పాదించిన వ్యక్తులే అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. వచ్చే నెల నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్‌లో వరల్డ్ బ్యాంక్ నూతన అధ్యక్షుడిని ప్రకటిస్తారు.



అమెరికా అధ్యక్ష పదవి రేసులో హిందూ మహిళ !

వాషింగ్టన్ : హిందూ మతానికి చెందిన అమెరికా ఎంపీ తులసీ గబ్బార్డ్ .. 2020లో ఆ దేశ అధ్యక్ష పదవికి పోటీ పడనున్నారు. వైట్ హౌజ్ రేసులో తాను పోటీపడనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ నిర్ణయించుకున్నారు. దీని కోసం త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు ఆమె చెప్పారు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన తులసి వయసు 37 ఏళ్లు. ఆ పార్టీ నుంచి అధ్యక్ష రేసుకు పోటీలో ఉన్న రెండవ మహిళగా ఆమె నిలిచారు. సెనేటర్ ఎలిజబెత్ వారెన్ కూడా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలను కుంటున్నారు. భారత సంతతికి చెందిన సుమారు 12 మంది 2020లో ట్రంప్‌కు పోటీ ఇవ్వాలను కుంటున్నారు. దాంట్లో కాలిఫోర్నియా సెనేటర్ కమలా హారిస్ కూడా ఉన్నారు. తులసీ గబ్బార్డ్ నాలుగుసార్లు హవాయి నుంచి హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎంపికయ్యారు. ఇరాక్ యుద్ధంలో పనిచేసిన ఆమె.. అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న మొదటి హిందూ మహిళగా నిలవనున్నారు. చిన్నతనం లోనే గబ్బార్డ్ హిందూ మతాన్ని స్వీకరించారు. ఇండో అమెరికన్ల మధ్య ఆమె చాలా పాపులర్. ఒకవేళ అధ్యక్ష పదవికి ఎన్నికైతే ఆమె మొదటి క్రైస్తవేతర వ్యక్తిగా నిలవనున్నారు. వాస్తవానికి అమెరికా జనాభాలో హిందువుల సంఖ్య ఒక శాతం కన్నా తక్కువే.



హైటెక్ సిటీకి మెట్రో రైలు!



హైదరాబాద్ : హైదరాబాద్‌కే తలమానికంగా మారిన మెట్రో రైలు ప్రాజెక్టు ఈ నెలాఖరుకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. అమీర్ పేట-హైటెక్ సిటీ మార్గంలో మెట్రో రైలును ఈ నెలాఖరు నుంచి నడపనున్నట్లు మెట్రో వర్గాలు చెబుతున్నాయి. ట్రయల్ రన్ చివరి దశకు చేరుకోవడంతో ఇక భద్రతా పరమైన తనిఖీలు చేపట్టాలని కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ(సీఎంఆర్ఎస్)ని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రారంభమైన ఎల్బీ నగర్- మియాపూర్, నాగోల్-అమీర్‌పేట మార్గాలతో పోలిస్తే హైటెక్ సిటీ మార్గం క్లిష్టమైనది కావడంతో సీఎంఆర్ఎస్ మరింత క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని భావిస్తోంది. అమీర్‌పేట-హైటెక్ సిటీ మార్గంలో నవంబరు 29 నుంచి రాత్రిపూట ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. చివరి స్టేషన్ అయిన హైటెక్ సిటీలో రివర్సల్ లేకపోవడంతో ట్విన్ సింగిల్ విధానంలో రైళ్లు నడుపుతున్నారు. అనుకున్న ప్రకారం ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించినప్పటికీ ప్రారంభోత్సవం వరకు కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. సాధారణంగా మెట్రో రైళ్లు ఒక ట్రాక్‌లో వెళితే.. మరో ట్రాక్‌లో తిరుగు పయనం అవుతాయి. అమీర్‌పేట-హైటెక్ సిటీ మార్గంలో ప్రస్తుతానికి ఇది సాధ్యపడదు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు స్టేషన్ సమీపంలో రివర్సల్ ఉండటంతో ఇక్కడి వరకు ఇబ్బంది ఉండదు. ఆ తర్వాత నాలుగు స్టేషన్లు పెద్దమ్మగుడి, మాదాపూర్, దుర్గం చెరువు, హైటెక్ సిటీ వరకు మాత్రం ట్విన్ సింగిల్ లైన్‌లోనే రైళ్లు వెళతాయి. అంటే వెళ్లిన లైన్‌లోనే తిరిగి చెక్‌పోస్టు వరకు వెనక్కి వస్తాయి. నాలుగు స్టేషన్లకే కాబట్టి మెట్రో వేళల్లోనూ పెద్ద జాప్యమేమీ ఉండదని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం నాగోల్ నుంచి అమీర్‌పేట వరకు 7 నిమిషాలకో మెట్రో నడుస్తోంది. ఇదే మెట్రో హైటెక్ సిటీ వరకు వెళుతుంది.

ఎయిర్‌సెల్-మాక్సిస్ కేసు.. ఎన్ఎస్ఈ చైర్మన్ రాజీనామా

న్యూఢిల్లీ : నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) చైర్మన్ పదవి నుంచి అశోక్ చావ్లా తప్పుకున్నారు. ఆయన రాజీనామా శుక్రవారం నుంచే అమలులోకి వచ్చింది. ఎయిర్‌సెల్- మాక్సిస్ డీల్ కేసు విచారణకు సంబంధించి ఐదుగురు వ్యక్తులపై విచారణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది. ఇందులో అశోక్ చావ్లా కూడా ఒకరు. ఈ నేపథ్యంలోనే ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అశోక్ చావ్లా 2016 నుంచి ఎన్ఎస్ఈ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈయన గతంలో కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగా కూడా పని చేశారు. ఎయిర్‌సెల్- మాక్సిస్ కేసులో కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ కూడా నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. సవరించిన నిబంధనల ప్రకారం.. సంయుక్త కార్యదర్శి, ఈ స్థాయికి పైన ఉన్న హోదాలోని వ్యక్తు లను విచారించాలంటే కేంద్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరి. వీరు పదవిలో ఉన్నా? లేరా? అనే అంశంతో పనిలేదు. విచారించాలంటే కేంద్రం అనుమతి తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు అనుమతినిచ్చింది. 2006లో చిదంబరం ఆర్థికమంత్రిగా ఉన్న సమయంలో మాక్సిస్ అనుబంధ సంస్థ గ్లోబల్ కమ్యూనికేషన్స్ సర్వీసెస్‌కు 800 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ.3,680 కోట్లు) ఎఫ్ఐపీబీ అనుమతులు జారీచేశారు. కానీ నిబంధనల మేరకు విదేశీ పెట్టు బడులు రూ.600 కోట్లు దాటితే కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ మాత్రమే అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చిదంబరం నిబంధనలు ఉల్లంఘించి అనుమతుల్ని ఎలా జారీ చేయగలిగారన్న విషయమై సీబీఐ దర్యాప్తు జరుపు తోంది. ఈ అనుమతులకు ప్రతిఫలంగా కార్తీకి సంబంధించిన కంపెనీలకు ముడుపులు ముట్టాయని సీబీఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ జూలై 19న ఎయిర్‌సెల్- మాక్సిస్ డీల్ కేసుకు సంబంధించిన చార్జ్ షీటులో పి.చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ పేర్లను కూడా చేర్చింది. సీబీఐ మొత్తంగా 18 మంది వ్యక్తుల పేర్లను చార్జ్ షీటులో ఉంచింది. ఇందులో అశోక్ చావ్లా కూడా ఒకరు.




10 రోజుల్లో 83 మందికి స్వైన్ ఫ్లూ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు వణికిపోతున్నారు. విపరీతమైన చలి కారణంగా రోగాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనూ ప్రమాదకర స్వైన్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోంది. దీంతో హైదరాబాద్ నగరంలో కేవలం పది రోజుల్లోనే 83 మందికి స్వైన్ ఫ్లూ సోకింది. వీరంతా నగరంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. జనవరి 1 నుంచి పదో తేదీ వరకు 483 మంది శాంపిల్స్ ను పరీక్షించగా వీరిలో 83 మందికి స్వైన్ ఫ్లూ సోకినట్టు వెల్లడైంది. స్వైన్ ఫ్లూ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లోని నల్లకుంట ఫీవర్ ఆస్పత్రికి రోజుకు సగటున 500 మంది వరకు వస్తుంటారు. అయితే చలి పెరిగిన కారణంగా ప్రస్తుతం వెయ్యి మందికి పైగా వస్తున్నారని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గితే ఫ్లూ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుందని, దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు చెబుతున్నారు.



తెలంగాణ చీఫ్ జస్టిస్ రాధాకృష్ణన్ ఆకస్మిక బదిలీ



హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ టీబీ రాధాకృష్ణన్‌ను ఆకస్మికంగా బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా హైకోర్టు చీఫ్ జస్టిస్ దేబాశిష్ కర్ గుప్తా డిసెంబరు 31వతేదీన పదవీ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. దీంతో కోల్ కతా చీఫ్ జస్టిస్ గా రాధాకృష్ణన్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు సుప్రీం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టుకు చెందిన కొలీజియం జడ్జీలు జస్టిస్ రంజన్ గగోయ్, జస్టిస్ సిక్రీ, జస్టిస్ బొబ్డే, జస్టిస్ రమణ, జస్టిస్ అరుణ్ మిశ్రాలు ఈ నెల 10వతేదీన సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు.తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన పదిరోజుల్లోనే చీఫ్ జస్టిస్ రాధాకృష్ణన్ ను కోల్ కతాకు బదిలీ చేశారు. అంతకు ముందు రాధాకృష్ణన్ గత ఏడాది జూలై నుంచి ఉమ్మడి హైకోర్టు చీఫ్ జస్టిస్ గా వ్యవహరించారు. రాధాకృష్ణన్ కేరళ హైకోర్టులో జడ్జీగా 2004 అక్టోబరులో నియమితులయ్యారు. అనంతరం 2017 మార్చి 18న ఛత్తీస్ ఘడ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా పదోన్నతి పొందారు.

నా సమక్షంలోనే ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టాలి

శ్రీనివాస్ తరపు లాయర్



విజయవాడ : వైసీపీ అధినేత జగన్‌పై దాడి కేసు నిందితుడు శ్రీనివాస్‌ను కలుసుకునేందుకు అతడి తరపు న్యాయవాది సలీం శనివారం విజయవాడ సబ్ జైలుకు చేరుకున్నారు. ఎన్ఐఏ దర్యాప్తులో నిజానిజాలు వెలుగు చూస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్‌పై దాడి కేసులో ఎటువంటి రాజకీయం, కుట్ర కోణాలు లేవన్నారు. సంచలనం కోసమే దాడి చేసినట్లు నిందితుడు శ్రీనివాసరావు అంగీకరించాడని తెలిపారు. అవసరమైతే నార్కో పరీక్షలకు కూడా సిద్ధమని శ్రీనివాసరావు ప్రకటించాడని చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు ఎన్ఐఏ అధికారులు వారం రోజుల పాటు విచారిస్తారని, తన సమక్షంలోనే ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టాలని న్యాయవాది సలీం డిమాండ్ చేశారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం

ఆదివారం 13-1-2019



రసవత్తరంగా మాయాబజార్ నాటకం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సురభి నాట్యమండలి సభ్యులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీర్చిదిద్దిన నాటకం మాయాబజార్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. రంగసాయి నాటక సంఘం ఆధ్వర్యంలో స్థానిక కళా భారతి ఆడిటోరియంలో భానోదయ నాట్యమండలి కళా కారులు మాయాబజార్ నాటకాన్నిప్రదర్శించారు. శశిరేఖ అభిమన్యుల వివాహం ఇతివృత్తంగా మాయా బజార్ ప్రదర్శన జరిగింది. ప్రధానంగా బలరామ వాసుదేవుల చెల్లెలైన సుభద్ర కుమారుడు అభిమన్యునికి, బలరాముని కుమార్తె శశిరేఖకు వివాహం చేస్తానని తొలుత బలరాముడు మాట ఇస్తాడు. తర్వాత జరిగిన పరిస్థితుల కారణంగా శశిరేఖను కురుసార్వభౌముడైన దుర్యోధనుని కుమారడు లక్ష్మణ కుమారునికి ఇచ్చి వివాహం చేస్తానని బలరాముడు కురురాజుకు మాటి స్తాడు. ఈ నేపధ్యంలో శ్రీకృష్ణుని ప్రోద్బలంతో సుభద్రను, అభిమన్యుని ఘటోత్కచుని ఆశ్రమానికి తరలించి అక్కడే వారిద్దరికి వివాహం చేస్తారు. ఈ ఇతివృత్తంతో రూపొందించిన నాటకం ఆహూతులను ఆధ్యంతం కట్టిపడేసింది. కళాకారుల నటనాకౌశలం అనిర్వచనీయమని ఆహూతులు కొనియాడారు. సుభద్రగా ఎస్ఎ వెంగమాంబ, సత్యభామగా ఆర్ రమాలక్ష్మి, శశిరేఖగా వి హారిక, రేవతిగా ఆర్ ప్రసూన, సుందరిగా ఆర్ సాయిసంతోషి, శ్రీకృష్ణునిగా ఆర్‌హరిణి, బలరాముడుగా ఆర్ వాసుదేవరావు, అభిమన్యుగా ఆర్ మధుసూదనరావు, ఘటోత్కచునిగా ఆర్ నాగబాబుల నటనకు జీవంపోసారు. ఆపాత్రల్లో పరకాయ ప్రవేశం చేసి మెప్పి,చారు. ఈనాటక ప్రదర్శనా నంతరం నాటకోత్సవాలకు ముగింపు పలికారు. ఈ నాటకానికి రంగసాయి నాటక సంఘం, కళాభారతి సభ్యులు కాక నగరానికి చెందిన ప్రముఖుల సహకారంతో ఏర్పాటుచేసారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షుడు సిఎస్ఎన్ రాజు, కార్యదర్శి రాంబాబు, ట్రస్టీ ఎంఎస్ఎన్‌రాజు, లీడర్ దినపత్రిక అధినేత వివి రమణమూర్తి, మేడా మస్తాన్‌రెడ్డి, ఎస్ సుబ్బారావు, సి సత్యమూర్తి, కార్మిక నాయకులు వామనరావు, రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీర్‌సాయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ పాత్రికేయులు ఎన్ఎన్ఆర్ వ్యవహరించారు. రంగసాయి నాటక సంఘం ప్రతినిధులు సముద్రం వెంకటేష్, నవరస మూర్తి, ఆర్టిస్ట్ అడ్డా వినోద్, ఆదినారాయణ, చినబాబు, రాజు, సాంబశివరావు, బాదంగీర్ శ్రీను తదితరులు సహాయ సహకారాలుఅందించారు.

క్రీడలకు కేంద్రంగా విశాఖ



బాడీబిల్డింగ్ పోటీల ట్రోఫీ ఆవిష్కరణ

క్రీడాభివృద్దే ధ్యేయం : కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: అంతర్జాతీయంగా గుర్తింపు సాదించిన విశాఖనగరంలో క్రీడలను అభివృద్దే చేయడమే లక్ష్యమని జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఫిబ్రవరి 24తేదీ నుంచి నగరంలో జరగబోయే బాడీబిల్డింగ్ పోటీలకు చెందిన ట్రోఫీని శనివారం వుడా బాలలప్రాంగణం వద్ద ఆవిష్కరించి బ్రోచర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలను నిర్వహిస్తున్న నగరానికి చెందిన ఇండియన్ జిమ్ క్లాసిక్స్ అధినేత బి రాజేష్‌ను అభినందించారు. క్రీడల అభివృద్దికి ప్రభు త్వం నుంచి సహకారం ఎల్లప్పుడూ వుంటుందన్నారు. నిర్వాహకుడు రాజేష్ మాట్లాడుతూ ఈపోటీలను గత మూడుసంవత్స రాలుగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 13జిల్లాల నుంచి రానున్న క్రీడాకారులందరికీ ఫుడ్, ట్రావెలింగ్, అకామిడేషన్ తదితరచ కనీసవసతులన్నీ తామే కల్పిస్తున్నామన్నారు. ఎనిమిది కేటగిరీల్లో అక్కయ్య పాలెం 80ఫీట్ రోడ్డులో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు ట్రోఫీ, సర్టిఫికెట్లతో పాటు రెండున్నరలక్షల క్యాష్‌ప్రైజ్‌మనీ ఇస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ, వీజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనిబాబు, రాష్ట్రబాడీబిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి కె గురునాదరావు, నిర్వాహకురాలు రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసభరితంగా సంక్రాంతి సంబరాలు

ఆంధ్రా యూనివర్శిటీలో...



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొన్నారు. భోగిమంటలు, రంగవల్లులను తిలకించారు. విజేతలకు బహుమతులను రెక్టార్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య ప్రనసాద రావు మాట్లాడుతూ వైవిధ్యత కలిగిన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు అందించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.జయలక్ష్మి, ఎం.దయాసాక్షి, మంగతాయి, తాతారావు, ఖాజా రహమతుల్లా, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ విజయలక్ష్మి స్కూల్‌లో



మధురవాడ న్యూస్ లీడర్ : భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు కళ్లకు కట్టే విధంగా విజయం స్కూల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు . స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ సంవత్సరం కోట సంక్రాంతి సరంగులు జరిగిందని తెలిపారు .ప్రతి ఒక్కరూ తమ పండుగల సంక్రాంతిని జరుపుకుని సంక్రాంతి విశిష్టతను పిల్లలకు తెలియజేసి రానున్న రోజుల్లో మరింత ఘనంగా జరుపుకునే విధంగా తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భోగి మంటలు మొదలుకుని అందమైన రంగవల్లులు పచ్చని తోరణాలు నడుమ పతంగులు పల్లె గుడిసెలు ఎడ్ల బండి గోపూజ కోడిపందాలు పొట్టేళ్ల పందాలు వంటివి ప్రదర్శనతో పాటు హరిదాసు వ్యాస్ దారుణ హడావుడి విద్యార్థి విద్యార్థులు నృత్యాలు తప్పెటగుళ్లు పగటి వ్యాస గాళ్లు నడుమ కళకళ్లాడుతూ సంబరాలు అందంగా అలంకరించిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సందర్భంగా పండుగలో విశిష్టత తెలిపే ప్రాచీన పదిలంగా పరిరక్షించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

దువ్వాడ విజ్ఞాన్‌లో...



దువ్వా, న్యూస్‌లీడర్ : స్థానిక దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల లో తేదీ 11-01-2019, శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం తో పాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మూడు గంటల పాటు విరామం లేకుండా ప్రాంగణమంతా ఆట పాటలతో మరియు సంబరాలతో మార్మోగింది. ఈ సందర్బంగా ముగ్గులపోటీలు, కుండల పై పెయింటింగ్ పోటీ మరియు వంటలపోటీ కూడా నిర్వహించారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులులోనే హాగరై అందరని ఆకట్టుకున్నారు. ఈ సమావేశం లో విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య గారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశం ద్వారా వివిధ సంవత్సరాలలో కళాశాల నుండి విడుదలైన విద్యార్థులు కలుసుకోవచ్చని తద్వారా ఒకరికొకరు సహాయ పడవచ్చని అన్నారు. పూర్వ విద్యార్థులు తరచూ సమావేశమైతే వారి మధ్య సత్సంబంధాలు ఏర్పడి వారి వారి వృత్తులలో సహకరించుకోవచ్చని అన్నారు. 2007 సంవత్సరంలో విడుదలైన వెంకటేష్, శ్రీనివాస్, మణి మాట్లాడుతూ కళాశాలలో చదువుకోవడం వాళ్ళ ఆత్మస్తైర్యం పెరిగిందని, తరవాత ప్రయత్నించి విశాఖ ఉక్కు పరిశ్రమలో మరియు ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లాంటి సంస్థలలో ఉద్యోగాలు పొందినట్టు చెప్పారు. సి ఈ ఓ శ్రీ పవన్ కృష్ణ మాట్లాడుతూ విజ్ఞాన్ నుండి బయటకి వెళ్లి బాగా స్థిరపడితే మా సొంత కుటుంబ సభ్యులు స్థిరపడినట్టు భవిస్తామన్నారు. అనంతరం కేకు కట్ చేసి సమావేశాన్ని వచ్చిన విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అరుంధతి, డీన్స్ మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ వాల్తేర్ కపుల్స్‌లో





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వాసవీ క్లబ్ వాల్తేర్ కపుల్స్-వాసవీ క్లబ్ వనిత కేరింత సం యుక్త ఆధ్వ ర్యంలో పోర్ట్ స్టేడియం పక్కనున్న కిరణ్‌పార్కులో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిస్ట్రిక్ట్ ఫస్ట్ లెడీ శ్రీమతి కె.శేషుకుమారి, డిస్ట్రిక్స్ ఆఫీసర్ బి.ఉమమహేశ్వరి విచ్చేసారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సంక్రాంతి పండుగ గురించి యువతకు ఎటువంటి అవగాహన లేదన్నారు. ప్రజల్లో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించ డానికే సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా రంగోళి, గొబ్బెమ్మల పూజ, భోగిపళు ఏర్పాటుచేసామన్నారు. అలాగే వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమలు, కన్సొలేషన్ బహుమతులు అందచేయడం అభినందనీయమన్నారు. ఈపోటీల్లో 55మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు టి మానస, తదితరులు పాల్గొన్నారు.







సంక్రాంతి సంబరాలకు హాజరైన శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు. ఈ సందర్భంగా భోగిమంటలు వేయడంతో పాటు గంగిరెద్దుల విన్యాసాలు తిలకించి ఎంపీ ఆనందోత్సాహాల్లో తేలియాడారు.



ఆద్యంతం ఆహ్లాదం

'వటాన్', సుప్రీమ్, 'రాజా ది గ్రేట్' ఈ మూడు చిత్రాలు చాలు దర్శకుడిగా అనిల్ రావిపూడి టేకింగ్ ఏంటో! ప్రేక్షకులను కితకితలు పెడుతూనే కమర్షియల్ ఎలిమెంట్స్ జోలికి పోకుండా హీరో యిజాన్ని ఎలివేట్ చేయడం ఎలాగో ఆయనకు తెలుసు. ఇక కామెడీ టైమింగ్‌లో వెంకటేష్ గురించి వేరే చెప్పనక్కర్లేదు. తన 30ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అలాంటి పాత్రలెన్నో చేశారు. మరి వీరిద్దరికీ యువ కథానాయకుడు వరుణ్ తేజ్ కూడా కలిస్తే ఆ ఫన్ రెండింతలవుతుంది. కానీ, తమన్నా, మెహరీన్‌లను పెళ్లి చేసుకున్న తర్వాత ఫన్ పోయి ఫ్రస్ట్రేషన్ ఎలా వచ్చింది? ఆ ఫ్రస్ట్రేషన్‌లో వాళ్లు ఏం చేశారు? సంక్రాంతి అలుళ్లకు ఎదురైన అనుభావాలేంటి? చూడాలంటే 'ఎఫ్2'కు వెళ్లాల్సిందే!

కథేంటంటే: హారిక(తమన్నా), హనీ(మెహరీన్) అక్కా చెల్లెళ్లు. వెంకీ (వెంకటేష్) ఒక ఎమ్మెల్యే దగ్గర పీఏగా పనిచేస్తుంటాడు. హారికను పెళ్లి చేసుకుంటాడు. అప్పటివరకూ సాఫీగా సాగిపోతున్న వెంకీ జీవితం పెళ్లితో ఒక్కసారిగా మారిపోతుంది. భార్య, అత్త వెంకీని తమ చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు యత్నిస్తుంటారు. వరుణ్ యాదవ్(వరుణ్‌తేజ్) హనీని ఇష్టపడతాడు. అప్పటికే అత్తింటి పరిస్థితులు అర్థమైన వెంకీ.. హనీని పెళ్లి చేసుకోవద్దని వరుణ్‌యాదవ్‌ను హెచ్చరిస్తాడు. ప్రేమ మత్తులో వరుణ్‌కు ఇవేవీ పట్టవు. చివరకు హనీని పెళ్లి చేసుకుంటాడు. అప్పటి నుంచి అక్కాచెల్లెళ్ల ఆధిపత్యానికి తోడళ్లులు నలిగిపోతుంటారు. మీరిద్దరూ ఎక్కడికైనా వెళ్లిపోండని, అప్పుడే అక్కాచెల్లెళ్లకు మీ విలువ తెలిసి వస్తుందని, పక్కింటి వ్యక్తి(రాజేంద్రప్రసాద్) ఈ తోడల్లుళ్లకు సలహా ఇస్తాడు. దీంతో ఇద్దరూ యూరప్ వెళ్తారు. అయితే, వెంకీ.. వరుణ్‌లతో పాటు, హారిక.. హనీలు కూడా యూరప్ వెళ్తారు. వీరందరూ ప్రకాష్‌రాజ్ ఇంట్లో తిష్ట వేస్తారు. ఇంతకీ వీళ్లు యూరప్ ఎందుకు వెళ్లారు? పక్రాష్‌రాజ్ ఇంట్లోనే ఎందుకు దిగారన్నది అసలు కథ. చివరకు పెళ్లాల మనసు మార్చారా? లేక వీళ్లే మారిపోయారా? అన్నది తెరపై చూడాల్సిందే!

ఇద్దరు భార్య బాధితుల జీవితాలు ఎలా ఉంటాయి? ఆ ఇంట్లో ఎలాంటి వినోదం వ్యడుతుంది? అన్నదాని నుంచే పుట్టింది ఈ సినిమా. దర్శకుడు ముందు నుంచీ ఇది భార్య బాధితుల సినిమా అని చెబుతూనే ఉన్నాడు. వారు పడే ఇబ్బందుల నుంచి ఫన్ ఎలా పుట్టుకొచ్చిందనేది సినిమాలో చూపించాడు. ప్రతి ఇంట్లోనూ జరిగే విషయాలే స్క్రీన్‌పై కనిపిస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరీ'లాంటి చిత్రాల్లో వెంకటేష్ చేసిన పాత్రలు మళ్లీ ఈ మధ్య కాలంలో చేయలేదు. చాలా రోజుల తర్వాత ఆ స్థాయి పాత్రలో వెంకటేష్‌ను చూస్తాం. తొలి సగం పూర్తిగా వినోద ప్రాధాన్యంగా దర్శకుడు నడిపించాడు. ప్రతి సీన్‌ను నవ్వులతో పండించాడు. ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకత ఉంటుంది. మెహరీన్‌కు కూడా ఒక మేనరిజం ఇచ్చి, ఆ పాత్ర ప్రత్యేకంగా కనిపించేలా చేశాడు. అత్తారింటిలో వెంకటేష్ చూపించే ఫ్రస్ట్రేషన్ చూసి కచ్చితంగా నవ్వుకుంటారు. సందర్భోచిత కామెడీ రాసుకోవడంలో దర్శకుడు విజయం సాధించాడు. ద్వితీయార్థం మొత్తం యూరప్ చుట్టూ తిరుగుతుంది. అయితే, ప్రథమార్థంలో ఉన్న బలం ద్వితీయార్థంలో కనిపించదు. కానీ, ఈ రెండు జంటలు మధ్య వచ్చే సన్నివేశాలు మాత్రం కిక్ ఇస్తాయి. చివరిలో నాజర్ పాత్ర ప్రవేశించడం కూడా కలిసి వచ్చేదే. అక్కడ కూడా డైలాగ్‌లు చాలా బాగున్నాయి. మొత్తంగా ఇది ఒక ఫన్ రైడ్ సినిమా. కథగా చెప్పాల్సి వస్తే, ఇదేమీ గొప్ప కథ కాదు. గతంలో 'సందడే సందడి', 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి!' వంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సందేశాల జోలికి వెళ్లకుండా, మరీ కమర్షియల్ హంగులవైపు పరుగులు తీయకుండా సున్నితమైన వినోదాన్ని చక్కగా ఆవిష్కరించాడు దర్శకుడు. అయితే, వినోదాన్ని పండించడంలో కొన్ని చోట్ల శ్రుతి మించినట్లు అనిపిస్తుంది. పాత్రలు కూడా కొన్నిసార్లు ఓవర్‌గా ప్రవర్తిస్తున్నాయనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో ఉన్న బిగి ద్వితీయార్థంలో రాదు. అక్కడక్కడా సన్నివేశాలను పేర్చుకుంటూ వెళ్లిపోవడంతో కాస్త సాగదీతగా అనిపిస్తుంది.



ప్రముఖ ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రం సింహాచలంలో నూతనంగా గేమ్‌జోన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, సీహెచ్ నాగేశ్వర రావు, వరద నర్సింహులు, గేమ్ జోన్ నిర్వాహకులు యాసం తేజ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

న్యూస్‌లీడర్, సింహాచలం









శ్రీశ్రీశ్రీ నూకంబిక అమ్మవారు దేవస్థానంలో శనివారం ఉదయం 11 గంటలకు విజయనగరం చెందిన పి కిరణ్ కుమార్ జ్యోతి దంపతులు వారి పిల్లలు జై మణికంఠ ఉమా స్మిత అమ్మవారి దర్శనానికి విచ్చేసి అమ్మవారికి సుమారు 60 వేల రూపాయలు విలువచేసే బంగారు గాజులు అమ్మవారికి సమర్పించారు. వారికి సాంప్రదాయ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు ఆశీర్వాదం చేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకట్రావు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



-న్యూస్‌లీడర్, అనకాపల్లి

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**